నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | ఆగస్టు 27. 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ -జడ్చర్ల

పట్టణ కేంద్రంలోని 17వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. జడ్చర్ల మున్సి పాలిటీ అభివృద్ధికి 70కోట్లు నిధులు మంజూరు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోడడం జరిగిందన్నారు. నిధులు మంజూరు అయిన వెంటనే జడ్చర్ల మున్సి పాలిటీలోని ప్రతి వార్డులో సీసీ రోడ్స్,అండర్ డ్రైనేజీలను నిర్మాణం చేసి ప్రజలకి ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూస్తానని అన్నారు.జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.

మల్లు భట్టి విక్రమార్క, జూపల్లిని కలిసిన మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కొల్లాపూర్ ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోగౌరవరాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,జూపల్లి కృష్ణారావుని మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత గొప్పా పదవిని కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి ,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి నాయకులు ఉన్నారు.

ప్రతిరోజూ పోలీసు నిఘా పెంచాలి

- జిల్లా ఎస్పీ డి జానకి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వచ్చే నెలలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల ప్రతిష్టాపన, నిమజ్జన సందర్భంగా ప్రతి గ్రామము నందు శాంతి కమిటీ సమావేశాలు జరిపించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో విగ్రహాల ప్రతిష్ట అయిన రోజునుండి నవరాత్రుల సమయంలో అలాగే నిమజ్జనం సందర్భంగా ప్రతిరోజూ పోలీసు నిఘా పెంచాలని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 రోజులు గస్తీ నిర్వహించాలని సూచించారు.ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.ప్రస్తుతం సైబర్ నేరాలు చాలా జరుగుతాయన్నారు.నేరగాళ్లు అమాయకులైన ప్రజలకు మాయమాటలు చెప్పి రకరకాలుగా నేరాలకు పాల్పడుతున్నారని గుర్తుచేశారు. కాబట్టి అధికారులందరూ మీ జ్యూరిడిక్షన్ నందు గల గ్రామాలందు ప్రజలందరినీ సైబర్ నేరాలపట్ల పడకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ రాములు,వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుదర్శన్, సీఐ, ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలి :సీపీఐ



నవతెలంగాణ జడ్చర్ల

మున్సిపల్ పరిధిలోని అక్రమ నిర్మాణం వెంటనే కూల్చివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ అన్నారు.సీపీఐ జిల్లా బృందం నల్లకుంట లో జరుగుతున్న నిర్మాణాన్ని పరిశీలించారు.జడ్చర్ల మున్సిపల్ పరిధిలో నల్లకుంటలోని ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా జరుగుతున్న నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారుల దృష్టికి తెచ్చి వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఇరిగేషన్ డిఇ అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఆదేశాలు ఇచ్చిన స్థానికంగా ఉన్న మున్సిపల్ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై మున్సిపల్ కమిషనర్‌పై వెంటనే చర్య తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో జడ్చర్ల మండల నాయకులు బాగి కృష్ణయ్యడిరాము, రాజు, ఆంజనేయులు, శంకర్, రాములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పీస్‌కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయండి :ఎస్ఐ



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో వినాయక చవితి పర్వ దినాన్ని పురస్కరించుకొని రాజాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఉదయం 10 గంటలకు శాంతి సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్ఐ రవి నాయక్ పేర్కొన్నారు.ఈ సమా వేశానికి రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన యువజన సంఘాల సభ్యులు, వినాయక మండప ఏర్పాటు నిర్వాహకులు, ఆయా గ్రామాల యువకులు, పెద్దలు హాజరై పీస్ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎస్ఐ రవినాయక్ తెలిపారు.


మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు మున్సిపల్ కార్మికుల వినతి



నవతెలంగాణ -జడ్చర్ల

కార్మిక సమస్యలపై జడ్చర్ల మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల వద్దకు వినతి పత్రం ఇచ్చి కలిసిన, కార్మికులు, కార్మిక నాయకులు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య.సోమవారంమున్సిపల్ శానిటేషన్ విభాగం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, జిల్లా మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆకుల వెంకటేష్,పట్టణ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు, మహేష్, కేశవులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మున్సిపల్ కౌన్సిల్ 27 మంది సభ్యుల్ని కలిసి మా యొక్క కార్మికులు చేస్తున్నటువంటి ఆందోళన, నిరసన చేస్తున్నప్పటికి కమిషనర్ మాత్రం స్పందించలేదన్నారు.పట్టణ కమిటీ నాయకత్వంతో సమస్యలపై కోసమై ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, చైతన్య గౌడ్, ఎండి రహీం ,సాజిదా సుల్తానా, చవ్వ లలిత, నవనీత కొండలు, సతీష్,లత , ప్రశాంత్ రెడ్డి,సారిక రామ్మోహన్, శ్రావణి శ్యామ్ ,ఎస్ యాదయ్య, విద్యాసాగర్,కోశాధికారి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తా



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నపేద విద్యార్థులకు విద్యలోని నైపుణ్యతను వెలికి తీసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉచితంగా శిక్షణ తరగ తులు ఇస్తానని వెంకటేష్ సోమవారంఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రానికి చెందిన కుమ్మరి వెంకటేష్ అంతర్జాతీయ సంస్థ ఇంపాక్ట్ లో 60 రోజుల శిక్షణ పూర్తి చేసుకుని ఫౌండర్ గంప నాగేశ్వర రావు చేతుల మీదుగా సోమవారం సర్టిఫికేట్ అందుకున్నట్లు ఆయన తెలిపారు.నన్ను ఎంపిక చేసిన సంస్థ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో శ్యామ్ రాథోడ్, పర్వీన్, వెంకట్, లక్ష్మి, వాడేకర్ పాల్గొన్నారు.

బోడ కాకరతో బోలెడు లాభాలు

- క్యాన్సర్ల బారిన పడకుండా
- అద్భుత కూరగాయలో 'బోడ కాకరకాయ '
- బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు : నిపుణులు

మానవుడికి ప్రకృతి ప్రసాదించిన అద్భుత కూరగాయలో బోడ కాకరకాయ,వీటినే ఆకాకరకాయ, అడవి కాకరకాయ అని కూడా పిలుస్తారు చూసేందుకు మామూలు కాకరకాయల మాదిరిగానే ఉన్న వీటిని రుచిలో మాసం చాలా వ్యత్యాసం ఉంటుంది. వీటిని తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని నిపుణులు చెపుతున్నారు.వాన కాలంలో విరివిగా దొరికే ఈ కాకరకాయలను తినడం వల్ల భయంకర క్యాన్సర్ల బారిన పడకుండా రక్షించుకోవచ్చని పాలు అధ్యయనాలు వెల్లడించాయి.



నవతెలంగాణ మహమ్మదాబాద్

వానకాలం సీజన్ లో కూరగాయలు మార్కెట్, ప్రధాన కూడల్లో బుట్టలు తట్టలో ఎక్కువగా దర్శన మిస్తు ంటాయి. ఇవి వానకాలం సీజన్ లో జూలై ఆగస్టుతో పాటు సెప్టెంబర్ నెలల్లో మాత్రమే మార్కెట్లో లభిస్తాయి. దీనిని అడవి కాకర అని కూడా అంటారు.దీని రుచి ఒక్కసారి చూశారంటే మళ్ళీమళ్ళీ తినాలనిపించే విధంగా ఉంటుంది..అటవీ ప్రాంతంలో ఎలాంటి రసాయన ఎరువులు.. వాడకుండా పండే ఈ కూర గాయ లను ప్రతి ఒక్కరు ఇష్టంగా తింటారు. వానకాలం ప్రారంభంలో కిలో రూ.200 పైగా ధర వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. అటవీ జాతి పంట గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలు, రైతులకు మంచి ఉపాధి ఇస్తున్నది....శరీరానికి అవసరమైన అన్ని విటమిన్లను అందిస్తుంది. విటమిన్ డి12, విటమిన్ డి, కాల్షియం,జింక్,కాపర్, మెగ్నీషియం లాంటివి లభిస్తాయి...శరీరంలోని కొవ్వును కరిగించి,బరువు నియంత్రణలో సహాయపడుతుంది...బిపి షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు అదుపులో ఉంటాయి. బోడ కాకరకాయ నుంచి వ్యాధి నిరోధక శక్తి బాగా పెరుగుతుంది. పోషకాలతో పోలిస్తే మాంసాహారం కన్నా,బోడ కాకరకాయలే బెటర్ అంటారు.

-బోడకాకరతో ఆరోగ్య ప్రయోజనాలు

బోడకాకులతో పీచు పదార్థాలు పుష్కలంగా ఉంటాయి.జీర్ణ క్రియకుమంచిది.రోగ నిరోధక శక్తి బలపడుతుంది తలనొప్పి జుట్టు రాలడం, చెవి నొప్పి,దగ్గు, కడుపులో ఇన్ఫెక్షన్ రాకుండా చేస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది. రక్తంలోని చక్కెర నిల్వలను తగ్గిస్తుంది. పక్షవాతం, వాపు అపస్మారక స్థితి,కంటి సమస్యల విషయంలో కూడా మంచి ప్రభావం చూపిస్తుంది. గర్భిణీలు ఈ కాయను కూర చేసుకుని తింటే గర్భస్థ శిశువు దిగుదలకు ఎంతో ఉపయోగపడుతుంది. వర్షాకాలంలో వచ్చే దురదల నుంచి కూడా కాపాడుతుంది.

98 ఏండ్లు దాటిన ఆరోగ్యంగా ఉన్న



చిన్ననాటి నుండి ఎలాంటి రసాయన ఎరువులు కూర గాయలు, ఆకు కూరలు అడవిలో దొరికే బోడ కాకర కాయలు, సీజన్లో వచ్చే ఉల్లింత పండ్లు, నక్కరపండ్లు లాంటివి తినడం వలన ఇప్పటికీ 98 సంవత్సరాలు దాటిన ఆరోగ్యంగా ఉంటూ ప్రతి రోజు పొలానికి వెళ్లి పొలంలో పనిచేసి వస్తు న్నాను...అప్పట్లో వర్షాకాలం రాగానే వారంలో ఒకటి రెండు సార్లు బోడ కాకరకాయ ఇంట్లో వండేవారు.ఎంతో ఇష్టంగా అందరం తినేవాళ్లం ఈ మధ్యకాలంలో అన్ని హైబ్రిడ్ కూరగాయలు రావడంతో బోడ కాకరకాయలు ప్రయోజనాల గురించి మరిచి మార్కెట్లో దొరికే హైబ్రిడ్ కూరగాయలకు అలవాటు పడ్డారు. ఈ బోడకాకరకాయలతో బీపీ,షుగర్ వంటి రోగాలు రాకుండా ఉంటాయి.

అవుసుల వెంకటయ్య చారి,గాదిర్యాల్

బోడ కాకరకాయలు ఆరోగ్యానికి మేలు



వర్షాకాలం సీజన్లో దొరికే బోడ కాకరకాయలు తింటే దగ్గు,జ్వరము,జలుబు,సీజనల్ గా వచ్చే వ్యాధులను నివారించవచ్చు, అధిక రక్త పోటును అదుపులో ఉంచుతుంది. యాంటీ అలర్జీ గుణాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్ పుష్కలంగా ఉంటాయి. బోడ కాకరకాయ తినడం వల్ల రోగనిరోధక శక్తిని బలపడుతుంది.

మహమ్మద్ రహ్మత్, మెడికల్ ఆఫీసర్:

మూఢాచారాలకు ముందస్తు నివారణనే పరిష్కారం

- జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోయ వెంకటేశ్వరరావు
- జేవీవీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-మహబూబ్ నగర్

చేతబడి, బాణామతి వంటి మూఢాచారాలకు అమాయకులు బలైపోయాక చర్యలు తీసుకునే కంటే ముందస్తు నివారణ చర్యలు చేపడితే ఫలితం ఉంటుందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోయా వెంకటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. మహబూబ్‌నగర్‌లోని ఎల్‌బిసీ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ అత్యధికంగా మూఢాచారాలకు పలువురు అమాయకులు బలవుతున్నారని తెలిపారు. వాటిని నివారించేందుకు జేవీవీ కార్యకర్తలు సమాయత్తం కావాలని ఆయన సూచించారు.

శాస్త్ర ప్రచారంలో జే వీవీ కార్యకర్తలు పలు కార్యక్రమాల ద్వారా ప్రజల ముందుకెళ్లాలని జే.వీ.వీరాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెషన్ బిఎస్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. సమావేశా నంతరం రాష్ట్ర బాధ్యులు, జిల్లా ఇన్చార్జి రమణ జన విజ్ఞాన వేదిక మహబూబ్ నగర్ నూతన జిల్లా కమిటీని ఎన్నికను ప్రకటించారు.

జే వీవీ మహబూబ్‌నగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షులుగా డా.వి మధుసూదన్ రెడ్డి, ఆర్. రామ్‌రెడ్డి, వీ.కురుమూర్తి, జిల్లా అధ్యక్షులుగా ప్రహ్లాద్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.అశోక్ గౌడ్ జి.సతీష్ కుమార్, వి.శ్యాం సుందర్, ప్రధాన కార్యదర్శిగా జి. వెంకటస్వామి, కార్యదర్శులుగా వేణుగోపాల్ , శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, సిహెచ్ శ్రీనువాసులు, కోశాధికారిగా ఆర్.ప్రమోద్ కుమార్, మహిళా ప్రతినిధులుగా నాగేశ్వరి, బి.వసంత, జి.కల్పన ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జెవీవీ రాష్ట్ర నాయకులు జితేందర్ గౌడ్,ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, దేవి, మండల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతును బలోపేతం చేయడమే లక్ష్యం

- డీసీసీబీని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తాం
- రైతుబిడ్డగా నేను రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తా
- జిల్లా సహకార బ్యాంకు రైతుల పక్షపాతి
- మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ మహబూబ్‌నగర్





మాది వ్యవసాయ కుటుంబంలో మేము నిరంతరం వ్యవసాయంతోనే అభివృద్ధిలోకి వచ్చాం. అందుకే వ్యవసాయానికి అనుబంధరంగమైన సహకార బ్యాంకు చైర్మెన్‌గా అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ డీసీసీబీని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాను. రైతుబిడ్డగా నేను నిరంతరం రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తాను. ముఖ్యంగా రైతుల పక్షాన ఉంటూ ఎల్లప్పుడు వారిని ఆర్థిక బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న సహకార బ్యాంకును ప్రజలు ఆదరించి లావా దేవీలలో రాష్ట్రంలో ముందు వరసలో బ్యాంకును నిలబెట్టాలని డీసీసీబీ చైర్మెన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. డీసీసీబీ చైర్మెన్‌గా బ్యాదతలు స్వీకరించన తర్వాత మొదటి సారి నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ : రుణమాఫీ విషయంలో మన జిల్లానే రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని తెలిసింది కదా నిజమేనా ?

మామిళ్ల : నిజమే... మన జిల్లా పరిధిలోని ఉప్పునుంతల సొసైటీకి రూ. 31 కోట్ల రుణమాఫీ వచ్చింది.తెలకపల్లి ,కొండనాగుల సొసైటీలకు అధిక మొత్తంలో రుణమాఫీ వచ్చింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏ పథకం అమలు చేసినా.. ముందు వచ్చేది సహకార బ్యాంకులకే అన్న మాట మరవద్దు.

నవతెలంగాణ :మీరు బ్యాంకు బలోపేతం కోసం తీసుకునే చర్యలు ఏమిటీ ?


మామిళ్ల : సహకార బ్యాంకు మీది మాది మన అందరిది. ముఖ్యంగా రైతులు బాగు కోసం ఏర్పాటు చేసిన సంస్థ. ఇక్కడ రైతులకు తప్ప ఇతరుల గురించి ఆలోచన చేయం. ముఖ్యంగా వ్యాపార రంగంలోకి సహకార బ్యాంకులు పోవు. కేవలం రైతుల క్షేమం కోసం పనిచేసే సంస్థ. రుణాలు తీసుకోవడంతో పాటు బాధ్యతగా చెల్లింపులు జరగాలి. అప్పుడే అందరికి రుణాలు ఇచ్చే అవకాశముంటుంది.

నవతెలంగాణ : మీ రాజకీయ ప్రస్థానం చెప్పండి ?

మామిళ్ల : నేను 2009లో ఎమ్మెల్యేగా పోటీ చేశాను. 1992లో మల్లు రవి గెలుపుకోసం అవిరలంగా కృషి చేశాను. మల్లు రవితోనే నా రాజకీయ ప్రస్తానం జరిగింది. ముఖ్యంగా 25 ఏళ్లపాటు నేను కాంగ్రేస్ పార్టీలోనే ఉంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేశాను. మంత్రి జూపల్లి, ఎంపీ మల్లురవి సహకారం నాకు సంపూర్ణంగా ఉంది. ముఖ్యంగా సీఎం ముఖ్య సలహాదారు వేం నరెందర్‌రెడ్డి, మేఘారెడ్డితో పాటు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు తధితర నాయకుల మద్దతు ఉంది. నాకు రైతుల సమస్యలు, వారి క్షేమం పట్ల అవగహన ఉంది అందుకే నేను సహకార బ్యాంకు అధ్యక్ష పదవి కాంక్షించాను. రైతులు డిపాట్లు మొదలుకొని బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలు జరిపితే బ్యాంకు ఆర్థికంగ ముందు వరసలో ఉంటుంది.

నవతెలంగాణ : రాజకీయంగా మీరు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారు ?

మామిళ్ల : నేను సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగాను. ఇప్పుడు కూడా కాంగ్రెస్‌లోనే ఉన్నాను. నాకు అధ్యక్షపదవి ఇవ్వడంలో రాజకీయ పార్టీలకతీతంగా అందరి మద్దతు లభించడం సంతోషంగా ఉంది. బ్యాంకింగ్ రంగంలో అవినీతి అక్రమాలు లేకుండా పారదర్శకంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటాను. నేను డైరెక్టర్‌గా గెలిచిన తర్వాత మొదటి సమావేశంలోనే అవినీతికి వ్యతిరేకంగా తీర్మానం చేయించాను. బ్యాంకు మేనేజర్, సీఇఓ బ్యాంకు సిబ్బంది ద్వారా రుణం వస్తుంది తప్ప ఇతర మధ్యవర్తుల ద్వారా రుణం రాదన్న విషయం రైతులు తెలుసుకోవాలి.సహకార బ్యాంకులో భూమి తనఖా తప్ప ఏ ఇతర వస్తువులు పెట్టినా రుణం రాదు. రైతు అనగానే భూమి గుర్తుకు ఉంటుంది.అదే భూమి ద్వారా మనం రుణం ఇస్తే... రైతు సంతోషిస్తాడన్న విషయం మరువరాదు.



నవతెలంగాణ :మీరు ఎటువంటి రుణాల ఇస్తారు ?

మామిళ్ల : వ్యవసాయ రుణాలతో పాటు పౌల్ట్రీ, డైయిరీ, విద్య తధితర రంగాలకు రుణాలు ఇస్తాం. ముఖ్యంగ ప్రభుత్వ భూములకు ,దేవాదాయ, సీలింగ్ భూములకు రుణాలు ఇవ్వబడవు. రైతులు అనుబంద రంగాలకు చెందిన వారు సహకార బ్యాంకు నిబంధనలకు లోబడి రుణాలు తీసుకొని తిరిగి చెల్లించాలని కోరుతున్నాం.

సేవకు ప్రతిరూపం మదర్ థెరీసా

- మదర్ థెరిస్సా సేవలను మరువలేం
- డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

సేవకు ప్రతిరూపం మదర్ థెరీసా,నిరుపేదలు, అభాగ్యులకు మదర్ థెరిస్సా అందించిన సేవలను మరువలేమని డీసీసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ పల్లి లో సోమవారం మదర్ థెరిస్సా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరీసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బెనహర్ మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం మదర్ థెరీసా అని కొనియాడారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలు చేసి ప్రపంచంలోనే గొప్ప మానవతావాదిగా గుర్తింపు పొందారని అన్నారు. ఆమె తన జీవితాన్ని నిరుపేదల కోసం త్యాగం చేశారని అన్నారు. మదర్ థెరీసా ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఫాదర్ అల్లం మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగనాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ జడ్చర్ల

జడ్చర్లలోని శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.జడ్చర్లలోని శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి .దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు.శ్రావణమాస మహెూత్సవాలు పురస్కరించుకొని జడ్చర్ల కేంద్రంలో గుట్టపై కొలువుతీరిన శ్రీశ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయాన్ని సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీ రంగనాయక స్వామి దేవాలయానికి కొన్ని ఏళ్ళ చరిత్ర ఉంది.ఈ దేవాలయానికి అన్ని సౌకర్యాలను కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని తెలిపారు.ఈ పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యతని తెలిపారు. అలాగే జడ్చర్ల నియోజకవర్గంలోని ఊర్కొండ ఆంజనేయస్వామి దేవాలయాన్ని ,గంగాపూర్ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయాలను అభివృద్ధి చేస్తామన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | ఆగస్టు 27, 2024 | www.navatelangana.com

ఘనంగా వీఆర్ జన్మదిన వేడుకలు

• శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ -మదనాపురం

మండల కాంగ్రెస్ నాయకుడు వడ్డే రాములు జన్మదిన వేడుకలను సోమవారం ఆపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి హాజరై వడ్డే రాములుకు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. అనంతరం స్థానిక నాయకుల సమక్షంలో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, నాయకులు రాచాల యుగేందర్ గౌడ్, వాకిట సత్యం, హనుమాన్‌రావు, జయచందర్, రాజవర్ధన్ రెడ్డి, రాములు గౌడ్, లక్ష్మి నారాయణ, నారాయణ, రాములు, మనివర్ధన్, కొండన్న, విద్యా సాగర్, రవీందర్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి, మంత్రిని కలిసిన డీసీసీబీ చైర్మన్





నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికైన మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావును సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి వారికి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం జిల్లాలోని సహకార సంఘాల బలోపేతం, రైతన్నలకు పంటరుణాల మంజూరిపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు.

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

• ఆత్మకూర్ సీఐ శివకుమార్



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శివకుమార్

నవతెలంగాణ-ఆత్మకూర్

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీఐ శివకుమార్ అన్నారు. ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామంలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ మాట్లాడుతూ నేరాలు అరికట్టేందుకు, జరిగిన నేరాల్లో నింధితులను గుర్తించుటంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమా ణాలు మెరుగు పడతాయన్నారు. రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించడం, దొంగలను అరెస్టు చేయడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామంలోని ప్రధానకూడళ్లల్లో దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాఘవేందర్, మాజీ ఎంపీటీసీ బీసన్న, మాజీ జెడ్పీటీసీబాలకృష్ణయ్య, వెంకట్రాంరెడ్డి, పోలీస్‌సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెండేండ్లైనా..

• నిధులు లేక నిలిచిన సమీకృత మార్కెట్ భవనం
• పాత మార్కెట్‌లో ఇరుకైన స్థలంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వ్యాపారులు



అసంపూర్తిగా నిలిచిపోయిన సమీకృత మార్కెట్ భవన నిర్మాణం



ప్రస్తుతం ఇరుకైన స్థలంలో కొనసాగుతున్నమార్కెట్

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సమీకృత మార్కెట్ భవన నిర్మాణం రెండేండ్లైనా పూర్తి కాక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పట్టణ ప్రజలు, వ్యాపారులు అంటున్నారు. పట్టణంలో పస్తుతం కొనసాగుతున్న మార్కెట్లో కూరగాయలు, మటన్ విక్రయాలకు సరైన స్థలం లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోజు రోజుకు పట్టణ జనాభా పెరగడంతో పాటు సమీపంలోని గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి కూరగాయ లు ఇతర సామగ్రి కొనుగోలు చేస్తుంటారు. దీంతో ప్రస్తుత మార్కెట్ కిక్కిరిసి పోతుండడంతో వ్యా పారులతో పాటు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 ఆగస్టులో పట్టణంలోని మార్కెట్ యార్డులో సమీకృత మర్కెట్ భవన నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు చేయగా అప్పటి ప్రజాప్రతి నిధులు శంకుస్థాపన చేశారు. ఈ భవనంలో కూరగాయలతో పాటు మాంసాహారం విక్రయాలకు అనుగుణంగా భవన నిర్మాణం చేపట్టారు. కానీ రెండేళ్లు కావస్తున్న భవన నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. దీంతో ఇరుకైన స్థలంలో కొనసాగుతున్న మార్కెట్‌లో క్రయ విక్రయాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కొనుగోలు దారులతో పాటు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత పాలకులు, అధికారులు స్పందించి సమీకృత మార్కెట్ భవనాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని పట్టణ ప్రజలతో పాటు మండల ప్రజలు కోరుతున్నారు.

నిధులొచ్చిన వెంటనే పూర్తి చేస్తాం

-నాగరాజు, మున్సిపల్ కమిషనర్

అసంపూర్తిగా నిలిచిపోయిన సమీకృత భవన నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కోరగా ఇప్పటి వరకు మంజూరైన నిధులతో పనులు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే పనులను పూర్తి చేస్తామన్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



ప్రస్తుతమున్న కూరగాయల, మటన్ మార్కెట్ సరియైన స్థలం లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నాం, నూతన మార్కెట్ భవన నిర్మాణానికి ప్రభుత్వం త్వరగా నిధులు మంజూరు చేసి నిర్మాణాన్ని పూర్తి చేయాలి"

- బీ.సత్యనారాయణ, వినియోగదారుడు, ఆత్మకూర్

పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ



దుస్తులు అందజేస్తున్న మాజీ సర్పంచ్ రామ్‌నారాయణ

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మాజీ సర్పంచ్ రామ్ నారాయణ తన సొంత ఖర్చులతో గ్రామ పంచాయతీ కార్మికులకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు కృతజ్ఞతలు తెలిపి మాట్లాడుతూ ఐదేళ్ల పదవీ కాలంలో రామ్‌నారాయణ మాకు అండగా నిలిస్తూ తోచినంత సహాయం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న భూమిని పేదలకు పెంచాలి

• టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాను విస్తృత పరచాలని, అక్రమ నిర్మాణాలను తొలగించి స్వాధీనం చేసుకున్న భూమిని పేదలకు పంచాలని టీజేఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఖాదర్ పాషా అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడా నాయకుల అక్రమ నిర్మాణాలను హైడ్రాతో కూల్చివేయడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. కానీ సామాన్యులు, పేదల నిర్మాణా లను పడగొట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా అక్రమార్కుల ఆగడాలకు అంతు లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, నాళాలు, పార్కులు అక్రమంగా ఆక్రమిం చుకొని నిర్మించుకున్న వాటిని తొలగించడం సరైనదేనన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హెచ్‌ఎండి పరిధిలో ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసినా అది ప్రారంభ దశలోనే ఆగిపోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవస్థను సమగ్రంగా రూపొందించి బలమైన ఆధారాలతో అక్రమార్కుల ఆట కట్టిస్తున్నారన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేతతో స్వాధీనం చేసుకుంటున్న భూములను, వరదలు విపత్తులు లేనిచోట పేదలకు గృహ అవసరాలకు కేటాయించాలని కోరారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

సీజనల్ వ్యాధులను అరికట్టాలని నియోజకవర్గ నాయకుడు దయానంద్ ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో వైద్యాధికారులను కోరారు. జిల్లావ్యాప్తంగా సీజనల్ వ్యాధులు పెరుగుతున్నాయన్నారు. ఇప్పటికే చికున్ గున్యా, డెంగీ జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు పెంచాలని, గతంలో మాదిరిగా ఇప్పుడు కూడా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. కలకత్తా లో ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్యను ఖండిస్తూ స్థానిక వైద్యులు, వైద్యసిబ్బంది ఎంతో ఐక్యత చాటారని అదే స్ఫూర్తితో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు.

మానవతామూర్తి మదర్ థెరిస్సా

• జయంతి వేడుకల్లో వక్తలు



మదర్ థెరిస్సా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్ఫూర్తి వేధిక సభ్యులు

నవతెలంగాణ -వనపర్తి రూరల్

మానవతామూర్తి మదర్ థెరిస్సా అని వక్తలు కొనియాడారు. సోమవారం మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మదర్ థెరిస్సా జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజా హోగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ నిస్సహాయులకు, నిరుపేదలకు ప్రేమను పంచిన మాతృమూర్తి మదర్ థెరిసా అని కొనియాడారు. అనాథలు, అభాగ్యులకు అనాథ ఆశ్రమాలు, రోగులకు ఆసుపత్రులు, పేదలకు విద్యాలయాలను నిర్మించిన మహా గొప్ప మానవతావాది అన్నారు. స్ఫూర్తి ప్రదాత విశ్వ మాతగా ఎదిగి నోబెల్ బహుమతి, రామన్ మెగాసేసే అవార్డును పొందిన మదర్ థెరిసా నిస్సహాయులు, నిర్భాగ్యులకు ప్రేమను పంచారన్నారు. ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని సాటి మనుషులను గౌరవిస్తూ అభాగ్యులకు అప్ప స్నహస్తం అందియాలని కోరారు. ఈ కార్యక్ర మంలో భూరోజుగిరి రాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, మండ్ల దేవన్న నాయుడు, బాలేమియా, తగవుల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వడ్డేమాన్ క్రాంతికుమార్, యూటీఎఫ్ నాయకుడు వెంకటేష్, నాయకులు రాంబాబు, వడ్డేమాన్ రాముడు, కృష్ణయ్య, బుడగ జంగాల హక్కుల సమితి నాయకుడు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పోయిన ఫోన్ల అప్పగింత

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండలం మొట్లంపల్లి గ్రామానికి చెందిన బోయ కిందిగేరి పెంటన్న బైక్‌పై ఈ నెల 4న పొలానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా సెల్ ఫోన్ పడిపోగా వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సిఈఐఆర్ ద్వారా గుంటిపల్లి గ్రామంలో గుర్తించి స్వాధీనం చేసుకొని సోమవారం బాధితుడికి అంజేసినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు.

మదనాపురంలో..



బాధితులకు ఫోన్ అందజేస్తున్న ఎస్సై శేఖర్‌రెడ్డి

మదనాపురం: మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన పావని భర్త వెంకటేష్‌కు చెందిన సెల్‌ఫోన్ పోగొట్టుకోగా సిఈఐఆర్ ద్వారా రికవరీ చేసి సోమవారం బాధితులకు అందజేసినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

బాధితుడికి పర్సు అప్పగింత



బాధితుడికి పర్సు అందజేస్తున్న ఎస్సై హరిప్రసాద్

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు సంతలో పోగొట్టుకున్న పర్సును సీసీ కెమెరాల ద్వారా గుర్తించి సోమవారం బాధితుడికి అందజేసినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం హైదరాబాదుకు చెందిన వ్యాపారి జహీర్ హుస్సేన్ గత శనివారం పెబ్బేరు సంతకు వచ్చాడు. కాగా సంతకు వెళ్లే దారిలో తన పర్సు పడిపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సంత రహదారి సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా పర్సు దొరికిన వ్యక్తిని గుర్తించి పర్సును స్వాధీనం చేసుకొని పర్సులో ఉన్న రూ. 10వేల నగదు, రెండు డెబిట్, మూడు ఏటీఎం కార్డులతో పాటు ఇతర విలువైన కాగితాలను బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు జహీర్‌హుసేన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ -వనపర్తి రూరల్

రేవల్లి మండలం బండరాయ పాకుల గ్రామం పుట్టపాక మహేష్ తండ్రి వీరయ్య గుండెపోటుతో మరణించిన విషయాన్ని గోపాల్పేట్ రేవల్లి మండల ఇన్చార్జి సత్యశీలారెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మెఘా రెడ్డి అభయ హస్తం ద్వారా బాధిత కుటుంబానికి రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో బండరాయి పాకుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ డి.బాలస్వామి, మిద్దెస్వామి, సుబ్బారెడ్డి, రాజ గోపాల వెంకటయ్య, రాజపురం నరసింహ, గట్టు, శివయ్య, గోపాలస్వామి, నక్క రాముడు, గోపాల్, పర్వతాలు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపూర్ గ్రామానికి చెందిన బెస్త కోటగిరి కృష్ణయ్య మరణించిన విషయాన్ని తెలుసుకున్న ఖిల్లా గణపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్‌రెడ్డి , ఆకరం ప్రకాష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల బాబు, మాజీ ఉపసర్పంచ్ యాదగిరి , టౌన్ ప్రెసిడెంట్ యాదయ్య, బాలస్వామి, చేరిక ఆంజనేయులు, కంట్రోల్ నర్సింలు, తప్ప నరసింహులు, కాడ ముని శ్రీను, గండ్ల యాదయ్య ,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



గోపాల్‌పేట మండలం రామ్‌నగర్ కాలనీ చెందిన ఎంగరిగల్ల గోకారం అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయాన్ని ఉమ్మడి గోపాల్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మంద సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే మేఘారెడ్డికి తెలుపగా మృతిరాలి భార్యా మశమ్మకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న, కేతపల్లి వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ , మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, తెలుగు బాలయ్య ,కొంకాళి వెంకటేష్, బైండ్ల భాస్కర్, కొంకలి రవి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

• అలరించిన చిన్నారుల వేషధారణ • ఉత్సాహంగా ఉట్టు కొట్టిన యువకులు









నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకోలు, నర్సింగపురం, నెల్విడి, శంకరమ్మ పేట, దంతనూర్, కొన్నూర్ తదితర గ్రామాల్లో సోమవారం ప్రజలు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు బాలకృష్ణుడు, రాధా, గోపిక వేషధారణలో అలరించారు. యదవ సంఘాల ఆధ్వర్యంలో యువకులు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో యాదవ సంఘం నాయుకలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల: మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, కల్వరాల, పుల్గర్‌చర్ల తదితర గ్రామాల్లో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి చిత్రపటాలతో గాగ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. ర్యాలీల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషా ధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం యాదవ యువకులు ఆయాగ్రామాల్లో ఆలయాలవద్ద ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పెబ్బేరులో...

పెబ్బేరు: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలో శ్రీకృష్ణ భగవానుడు చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా భక్తుడు రవి ఇంట్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రవి ఇంటి నుంచి కృష్ణ వేదిక, సుభాష్ చౌరస్తా, బస్‌స్టాండ్ మీదుగా కొల్హాపూర్ ఆర్చ్ వరకు ఊరేగింపు నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తుల కోలాటాలు అలరించాయి.

ఆత్మకూరులో..

ఆత్మకూర్: పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో యాదవ సంఘాల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, కౌన్సిలర్ ఎం రామకృష్ణ, యాదవ సంఘం నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు. ఎస్సై నరేందర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. అలాగే మం డల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలోని వేంకటేశ్వర ఆలయం, పిన్నించర్ల గ్రామం, బాలకిష్టాపురం తండాలో ఉత్సాహంగా ఉట్ల కార్యక్రమం నిర్వహిం చారు.ఎమ్‌వీరామన్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నా రులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్‌గౌడ్, ప్రిన్సిపాల్ హన్సిశ్రీధర్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | ఆగస్టు 27 .2024 | www.navatelangana.com

డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులు పూర్తి చేసి పంపిణీ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు



నవతెలంగాణ -కల్వకుర్తి

మునిసిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉన్న పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి గతంలో ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు డిమాండ్ చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం జరిగిన లబ్ధిదారుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం చేసిందని, ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఎలక్ట్రిసిటీ, నీటి సరఫరా తదితర సమస్యలు ఉన్నాయని వాటికి సంబంధించిన మరమ్మత్తులను చేపట్టి వెంటనే లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించాలని డిమాండ్ చేశారు. 240 మంది లబ్ధిదారులను గత ప్రభుత్వం లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసినప్పటికీ వారికి ఇండ్లు కేటాయించకుండా నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తో పాటు అధికారులు స్పందించి లబ్ధిదారులకు ఇల్లు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంఘం ఉపాధ్యక్షులు సాయిబాబు, పద్మ, కోశాధికారి శ్రీనివాసులు, బాలకృష్ణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్

నవ తెలంగాణ- అచ్చంపేట



అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలురు) నందు 2024-25 విద్యా సంవత్సరమునకు గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ , బైపీసీ నందు మిగిలిపోయిన 32 ఖాళీగా సీట్ల కు స్పాట్ కౌన్సి లింగ్ నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ అంజయ్య తెలిపారు. మార్చి 2024 పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు.స్పాట్ అడ్మిషన్లలో విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

సోమశిల గ్రామపంచాయతీకి "డస్ట్ బిన్స్" వితరణ



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం, సోమశిల గ్రామపంచాయతి కి పారిశుద్ధ నిర్వహణ లో భాగంగా చెత్త సేకరణకు ఉపయోగపడే "డస్ట్ బీన్స్"ని గ్రామంలో పూల్ హౌస్ పేరు మీద రిసార్ట్స్ యజమానులు భరత్, శివకుమార్,రఘు,దిలీప్ లు స్వచ్ఛందంగా సోమశిల గ్రామపంచాయతీకి వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సాధిక్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, మాజీ సర్పంచ్ బింగి మద్దిలేటి, ప్రజా ప్రతినిధులు నరసింహ, రామ్మోహన్,గ్రామ ప్రజలు పాల్గొని దాత లకు కృతజ్ఞతలు తెలిపి ఇటువంటి కార్యక్రమాలు మునుముందు కూడా ఎన్నో చేస్తూ గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు.

అసిపె దీర్ఘ కావ్యం ఆవిష్కరణ

నవ తెలంగాణ -కందనూలు

సోమవారం వనపట్ల గ్రామంలో కవి వనపట్ల సుబ్బయ్య రచించిన అసిపె దీర్ఘ కావ్యాన్ని వాళ్ళ నాయిన బాలయ్య ఆవిష్కరించారు. (అసిపె అంటే మంగలి పొది, క్షవరం పెట్టె)అసిపె దీర్ఘకావ్యంలో మంగలివృత్తి గురించి రాసిన సమగ్ర కావ్యం ఇది.క్షవరం,వాయిద్యం,వైద్యం,మంత్రసానిగా వివిధ సేవలందించిన మంగళ్ల సాధకబాధకాలను ఏ కరువు పెడుతూ, సమాజంలో మంగళ్లు చేసిన అనేక సేవలను వివరించే కావ్యం. ఒక వృత్తి జీవితాన్ని ఒక కులం ఎదుర్కొన్న సంక్షోభ పరిస్థితులను ఒకే కవితలో వ్యక్తపరచడం గొప్పగా ఉంది. మంగళ్ల ఆత్మ గౌరవాన్ని సంస్కృతిని ప్రతిధ్వనిస్తూ, కులవృత్తి జీవన చరిత్రను కవిత్వంగా రాయడం,వివిధ కోణాల్లోంచి వివిధ ఉద్యమల్లో మంగలి వారిపాత్రను,నాదస్వర సంగీత ప్రాశస్త్యాన్ని సమగ్రంగా కవిత రాయడమే గాకుండా తరతరాలుగా హక్కులుగా రావలసిన వాటాలను ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలను రాయడం అభినందనీయమని అన్నారు.అసిపె దీర్ఘకావ్యాన్ని నాయిన బాలయ్యకు అంకితమిచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కందికొండ మోహన్ ,మన్యపు రెడ్డి హెచ్ రమేష్ బాబు,వహీద్ ఖాన్ , ఎదిరెపల్లి కాశన్న ,ముచ్చర్ల దినకర్.వెన్నచెర్ల సుబ్బయ్య మొల్గర చిన్నకృష్ణ, నర్సింహ్మసుదాకర్,గొడుగు బాలపీరు,శ్రీనువాసులు సిద్దూ రేణుక పాల్గొన్నారు.

రుణమాఫీ చేసి తీరాల్సిందే!

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్



నవతెలంగాణ - తిమ్మాజిపేట

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతన్నలకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి తీరాల్సిందేనని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ అన్నారు. సోమవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ రేషన్ కార్డు లేకున్నా ప్రతి రైతుకు రుణమాఫీ అమలు చేయాలి. భూ రికార్డులు రెవెన్యూ తప్పిదాల వలన ఆధార్ కార్డు రేషన్ కార్డు, లింకు చేసుకోకపోవడం జరిగిందని అందుకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని అదేవిధంగా వెంటనే రుణాలు కూడా ఇప్పించే విధంగా ఆదేశాలను జారీ చేయాలనీ, బ్యాంకు అధికారులు రుణమాఫీ విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బ్యాంకు అధికారులు పూర్తిగా రైతులకు సహకరించే విధంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి రైతులందరికీ మొదటి విడత నుంచి మూడో విడత వరకు ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు లేకున్నా, పరిస్థితుల కారణంగా రెన్యువల్ చేసుకోలేక పోయిన రైతులందరికీ రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు రైతు భరోసా సెప్టెంబర్ నెల లోనే ఇచ్చే విధంగా చూడాలని అధే విధంగా భూమిలేని రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను వర్తింపచేయాలి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ కొత్త వెంకటేష్ దండు రాములు యాదయ్య గోపాల్ వున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ బిజినేపల్లి

మండలం లో గుంపాల నర్సమ్మ అనే వృద్ధురాలు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న రైతు మండల సమితి మాజీ అధ్యక్షులు నెల్లి కంటి మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ బాలస్వామి పర్వతాలు అన్న దాసరాజు సాయి ప్రశాంత్ రిజ్వాన్ గుంపాల శివ ఆనంద్ రెడ్డి వెళ్లారు. వారి కుటుంబానికి మహేష్ అన్న 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - తిమ్మాజీపేట



మండల కేంద్రంలో ఉన్న హెూలీషాలేం చర్చి ఆవరణలో తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ ను రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చైర్మన్ మీదింటి సురేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన క్రిస్టియన జేఏసీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ ఫలాలు అందించలని రాష్ట్ర ముఖ్య మంత్రిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దేవదాస్ బాలరాజు బెన్నీ తదితరులు వున్నారు.

మల్లం కుంటలో అక్రమ నిర్మాణాలు అంతేనా....!

- అసంపూర్తిగా కూల్చి చేతులు దులుపుకున్న అధికారులు.
- హైడ్రా అచ్చంపేటకు వస్తే బాగుంటుంది..



నవ తెలంగాణ- అచ్చంపేట

పట్టణం రోజురజుకు విస్తరిస్తుంది. నివాస గృహాలు పెరుగుతున్నాయి. అక్రమ దారుల కన్ను పట్టణంలోని నీటి కుంటలపై పడింది. గజమోనికుంట, శెనగకుంట, పూర్తిగా కనుమరువయ్యాయి. రెవెన్యూ, ఇరిగేషన్, మునిసిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీటి కుంటలు కబ్జాకు గురయ్యాయి నివాస ప్రాంతాలుగా మారిపోయాయి. పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న మల్లంకుంట లో బఫర్ జోన్ లో కొందరు వ్యక్తులు తప్పుదారిలో కాగితాలు సృష్టించుకుని కబ్జా చేశారు. అవినీతి అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు చేశారు. పట్టణ ప్రజలు, ప్రజా సంఘాలు ,మత్స్యకార సొసైటీ సంఘాల సభ్యులు మల్లంకుంటలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఫిర్యాదులు చేశారు. అధికారులు అసంపూర్తిగా గోడలు మాత్రమే కూల్చి చేతులు దులుపుకున్నారు. అక్రమణదారులు మల్లంకుంట బఫర్ జోన్ లో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించారు. ప్రస్తుతం కబ్జా చేసిన వ్యక్తులు అద్దెకిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మల్లంకుంటను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణం చేయడానికి ప్రజాధనం 50 లక్షలు పైగా ఖర్చు చేశారు. కానీ వినియోగంలోకి రాలేదు. అధికారుల నిర్లక్ష్యానికి నిధులు వృధా ఖర్చు అయ్యాయి.ప్రజల ఆస్తులను ప్రభుత్వ విలువైన ఆశ్రమం కాపాడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది కానీ అచ్చంపేటలో అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వ స్థలాలు నీటి కుంటలు కబ్జాకు గురవుతున్నాయి.

కొత్తగా ఏర్పడిన కాలనీలలో నాలాలను ఆక్రమించారు. హైదరాబాదులో అక్రమ నిర్మాణాలను హైడ్రా ధైర్యంగా కూల్చుతుంది. కబ్జాదారుల భరతం పడుతుంది. అచ్చం ఇలాంటి అధికారులు అచ్చంపేటకు వస్తే ప్రభుత్వ స్థలాలకు, నీటి కుంటలకు రక్షణ ఉంటుందని పట్టణ ప్రజలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.



ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి : సీపీఐ(ఎం)



కందనూలులో..

- నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో సీపీఐ(ఎం) నాయకులు నిరసన

నవ తెలంగాణ కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్రీ బస్సు అమలు చేసే భాగంలో భాగంగా మహాలక్ష్మి ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ ఫ్రీ బస్సు సౌకర్య ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో సరైన బస్సు లు లేకపోవడం వల్ల ప్రయాణికు తీవ్రమైన అయిన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బస్సుల సంఖ్యను పెంచాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నిరసన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫ్రీ బస్సు సౌకర్యం వల్ల ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని బస్సులు సరైన రీతిలో లేకపోవడం వల్ల ఏదైనా ఒక బస్సు వస్తే ఆ బస్సులో విపరీతమైన రద్దీ ఉండటంవల్ల అనేకమంది ప్రవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారని ఆయన అన్నారు అందులో భాగంగా ఫ్రీ బస్సులో మహిళల రద్దీ వల్ల పురుషులకు సరైన సీట్లు లేకపోవడంతో అటు వారు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సుల సంఖ్యను పెంచి ప్రతి ఒక్క మారుమూల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి ప్రజలకు అందుబాటులో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు ,కేగీత, జిల్లా నాయకులు పొదిల రామయ్య కార్యకర్తలు లింగం, వెంకటేష్, క్రాంతిపాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : ప్రయాణికులకు సరిపోను ఆర్టీసీ బస్సులను పెంచాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సోమవారం స్థానిక నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు. బస్సులలో ప్రయాణికుల రద్దీ పెరిగిపోవడం వల్ల బస్సులు సరిపోవడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రయాణికులకు సరిపోయే విధంగా ఆర్టీసీ బస్సులను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సిఐటియు నాయకులు బాలయ్య, యాదయ్య, ప్రజానాట్యమండలి నాయకులు జగన్, కేవీపీఎస్ నాయకులు అశోక్, నరేష్, కృష్ణ, శరత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి టౌన్‌లో..

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు సరిపడా బస్సులు నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన చేశారు.ఈ సందర్భంగా బి శివ వర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరమే (6)ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని వాగ్దానంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యాలను కల్పించడంతో విఫలమైయ్యారని తెలిపారు. ఈ రాష్ట్రంలో 2000 అదనపు బస్సులు పెంచి కాలం చెల్లిన బస్సులను తొలగించాలని మారుమూల గిరిజన ఆదివాసి గూడాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎండి సలీం, మండల నాయకులు చంద్రు నాయక్, జల్లాపురం సురేందర్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : అదనపు బస్సులను పెంచి కాలం చెల్లిన బస్సులను తొలగించాలని మారుమూల గిరిజన ఆదివాసి గూడాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు ప్రయాణికులకు సరిపడా బస్సులను పెంచాలని అలాగే ఆర్టీసీ బస్టాండ్ ను



కొల్లాపూర్‌లో..

ఉపయోగంలోకి తెచ్చి సేవలో అందించాలని వారి డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ ఉచిత బస్సు సౌకర్యం రాష్ట్రప్రభుత్వం కల్పించడంతో ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగిందని ప్రయాణికులకు సరిపడా బస్సులు లేవని రాష్ట్రవ్యాప్తంగా 2000 బస్సులను పెంచి మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిం చాలన్నారు. లేనిచో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శ్రీనివాస్ తిమ్మస్వామి గోపాల్ కురుమయ్య బాలరాజు వెంకటస్వామి రాజు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మారుమూల ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను నడిపించాలని మండల సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర గ్రామీణ ప్రాంతాలకు బసౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) నాయకుల తో కలిసి నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ(ఎం) నాయకులు పెబ్బేటి శంకర్, పెబ్బేటి ఈశ్వర్, సతీష్ పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో..

నిస్వార్థ సేవకురాలు మదర్ థెరీసా: అరవింద్ చారి

నవతెలంగాణ - నాగర్ కర్నూల్ రూరల్

నిస్వార్థ సేవకురాలు మదర్ థెరీసాలని అరవింద్ చారి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం మదర్ థెరీసా జయంతి వేడుకను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అరవింద్ చారి మాట్లాడుతూ,మానవసేవయే మాధవసేవగా భావించిన మదర్ థెరీసా మురికివాడలో నివసించే పేదలకు, అనా ధలకు అలుపెరుగని సేవ చేశారని కొని యాడారు. ఆమె జయంతిని పురస్కరించుకొని హాస్పి టల్ లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. జకోస్లేవియా దేశం నుంచి మన దేశానికి సేవ భావంతో వచ్చి కల కత్తాలో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వ హించి ఈ దేశానికి గొప్ప పేరు తీసుకొచ్చారని అన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని చాటి చెప్పిన గొప్ప మనవతా మూర్తి,భారతరత్న,నోబెల్ బహుమతి గ్రహీత మదర్ థెరీసాఅన్నారు.ఎంతోమంది రోగులకు నిస్వార్థ మైన సేవ చేసి ప్రపంచ దేశాలకు ఆదర్శవంతమైన మాతృమూర్తిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలోరాము, నవీన్, ఉదయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీకృష్ణాష్టమి







నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గంగారం,వట్టెం,వడ్డేమాన్,ఖానాపూర్,పాలెం గ్రామాల్లోశ్రీకృష్ణుని కి అభిషేకాలు, పంచామృతాలు, విశేష పూజలు, గీతాపారాయణం, కుంకు మార్చ నలు నిర్వహించారు.కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు నిర్వహి ంచారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ప్రసన్న లక్ష్మి ఉపాధ్యాయురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డి కల్వకుర్తి మున్సిపాలిటీని అభివృద్ధి చేశారు

- మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్



నవతెలంగాణ కల్వకుర్తి

కల్వకుర్తి మునిసిపాలిటీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంతో కృషి చేశారని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న సమయంలోనే మునిసిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా 15 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఆయన గుర్తు చేశారు. గతంలో ఐదు ఏళ్ళు ఎమ్మెల్యేగా కొనసాగిన జైపాల్ యాదవ్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కల్వకుర్తి ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి విషయంలో పూర్తిగా వెనకబడిపోయిందని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రయత్నం ఎమ్మెల్యే నారాయణరెడ్డి పై కొంతమంది పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చౌకబారు విమర్శలను వెంటనే విరమించుకోవాలని లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఈరోజు నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందుతుందంటే అది ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి ఫలితమేనని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి పనులు ముందుకు సాగలేదని ఆయన అన్నారు.జైపాల్ యాదవ్ నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని మండిపడ్డారు. అందుకే ఆయనను నియోజకవర్గ ప్రజలు తిరస్కరించాలని గుర్తు చేశారు. ఇప్పటికైనా వాస్తవ పరిస్థితులను గమనించి మనుచుకోవాలని ప్రతిపక్ష పార్టీలు నాయకులకు ఆయన హితో పలికారు. నియోజకవర్గ ప్రజలను జైపాల్ యాదవ్ మోసం చేశారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు హరీష్ రావు ను తీసుకువచ్చి 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయించారని అన్నారు. జిల్లాలో పలు ప్రాంతాలలో కుందపడకల ఆసుపత్రి భవనాల నిర్మాణం పూర్తి అయితే ఇక్కడ మాత్రం ఎన్నికల ముందు తంతు ముగించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి పై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విలేకర్ల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ గోరేటి శ్రీనివాసులు తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

ఘనంగా గెల్వ లాంబ మాత బోనాలు



నవ తెలంగాణ- వంగూరు

గెల్వ లాంబ మాత బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం మూడవరోజు రోజు తెలుగువారి బోనాలు బండ్లు మరియు ఇతర గ్రామస్తుల బండ్లు బోనాల తో పాటు సాంస్కృతిక కార్యకలాపాలు కోలాటాలతో అంగరంగ వైభవంగా మహిళలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ బోనాలు 28 వరకు వివిధ కులాల వారీగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పండుగ జరుపుకుంటారు. కోలాటాలు మంగళ వాయిద్యాలు పోటెల బండ్ల సంబరాలు డీజే తెలంగాణ ఆటపాటలు సింగర్స్ విన్యాసాలు ఈ కార్యక్రమంలో వివిధ కులాల పెద్దలు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు


మల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం

నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని గౌరారం గ్రామ శివారులో గల మల్లికార్జున బండపై వెలసిన పురాతన మల్లికార్జున స్వామి విగ్రహానికి సోమవారం సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, భక్తులు రైతులు ప్రజల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించినట్లు సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు. ప్రతి సంవత్సరం శ్రావణ బహుళ అష్టమిరోజున మల్లికార్జున స్వామి కి రుద్రాభిషేకము నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు అనంతరం అన్న ప్రసాదాల వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్యతో పాటు, ఆలయ పురోహితులు భూషణయ్య, శేఖర్ అప్పయ్య, సాంబయ్య, మల్లేష్ బాబు, కుమ్మరి బాలస్వామి, మధు, పరిసర గ్రామాల ప్రజలు రైతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
మంగళవారం ఆగస్టు 27, 2024 www.navatelangana.com

కంటతడి పెట్టిస్తున్న 'ఉల్లి' ధరలు



నవ తెలంగాణ - ఊట్కూర్

ఉల్లిపాయల ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. ఉల్లి ధరలు పెరగడంతో అటు వ్యాపారస్తులు ఇటు వినియోగదారులు ఆందో ళన చెందుతున్నారు. ఈ ఏడాది ఉల్లి పంట ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో మార్కెట్లో ఉల్లి ధ రలు పెరిగాయని వ్యాపారస్తులు, విని యోగదారులు పేర్కొంటున్నారు. వారాంతపు సంతలు కేజీ ఉల్లి రూ.50లు చెల్లించి కొనుగోలు చేస్తున్నా పరిస్థితి. ఉల్లి ధరలు రోజురోజుకు పెరగటమే తప్పా తగ్గటం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూన్ నెల నుంచి ఒకసారిగా ఉల్లి ధరలు పెరిగి ఇప్పటి వరకు తగ్గటం లేదని కొనుగోలు దారులు వాపోతున్నారు.ఉల్లి కోత ప్రారంభంలో క్వింటాల్ ధర రూ.1000 నుంచి రూ.1200 వరకు పలికిందని, అప్పట్లో రైతుల వద్ద కొనుగోలు చేయని వారికి ఇప్పుడు ఉల్లిపాయలు కొనుగోలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి కూరగాయల్లో ఉల్లి తప్పనిసరి వినియోగించాల్సిందే.. పెరిగిన ధరలతో కొనుగోలు చేయడమే భారంగా మారిందని, తప్పని పరిస్థితిలో ఉల్లి గడ్డలు అధిక ధరలకు కొనుగోలు చేసి తినే పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు పేర్కొంటున్నారు.

పాతపెన్షన్‌ను పున:రుద్ధరించే వరకు పోరాటం

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డీ.రమేష్

నవతెలంగాణ - అలంపూర్

పాత పెన్షన్ విధానాన్ని పున:రుద్ధరణ చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డీ. రమేష్ అన్నారు. అలంపూర్ పట్టణ కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ సీపీఎస్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ విధానం మసిపూసి మారేడు కాయ చేయడమే అని విమర్శించారు. ఆ విధానాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని, ,పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు 50 శాతం పెన్షన్ గ్యారెంటీ చేస్తున్నట్లు, సర్వీస్ లో మరణించిన ఉద్యోగస్తుల కుటుంబ సభ్యులకు 60శాతం ఫ్యామిలీ పెన్షన్ ప్రకటించినప్పటికీ, చందా తో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవడం పైగా సీపీఎస్‌లో చేరడం ఐచికం అని పేర్కొనడంలోనే అసలు మోసం ఉంద న్నారు. పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వ రకు టీఎస్ యూటీఎఫ్ నిరంతరం పోరాటం కొనసా గిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాముడు, మండల కోశాధి కారి రాజకుమార్, సీనియర్ నాయ కులు ఏ. వెంకటేశ్వర్లు, సీ మద్దిలేటి స్వామి, వెంకటేశ్వర్లు, సుందర రాజు, ముస్తాక్అహ్మద్, వెంకట్రాముడు, బీ. వెంకటేశ్వర్లులతోపాటు తదితరులు పాల్గొన్నారు.



గట్టు గురుకుల కళాశాలలో ..
ఇంటర్‌కు స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ - గట్టు

జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండలం మానోపాడ్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలికల)లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఖాళీగా ఉన్న రెండు సీట్ల భర్తీకి ఈ నెల 28న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపీసీ గ్రూపులో ఎస్సీ కేటగిరీలో ఒక సీటు, ఓసి కేటగిరీలో ఒక సీటు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ స్పాట్ అడ్మిషన్లకు మార్చి 2024లో తెలంగాణ ఎస్ఎస్సీ బోర్డు నిర్వహి ంచిన పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థినులు అర్హులని, ఆసక్తిగల విద్యార్థినులు తమ అసలు సర్టిఫికెట్లతో టీసీ, బోనఫైడ్, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో పాటు సంబంధిత ధృవ పత్రాలను తీసుకుని ఆగస్టు 28న కళాశాలను సంప్రదించాలని కోరారు.

కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని నాటి లోకాయపల్లి నేటి ఎక్లాస్ పూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలను యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగా ఈ సంవత్సరం నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ నిర్వాహకులు బాలప్ప కాం ట్రాక్టర్, బీ.నర్సింలు, టీ.గోపాల్, ఎస్.బాలప్ప, గంటనోల గోపాల్, రఘు వీర్ అడ్వకేట్, చిన్నయ్య మేస్త్రి, పెంటప్ప, గూని రాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం అర్ధరాత్రి శ్రీకృష్ణుని డోలారోహణం, 12:15 గం. మంగళహారతి, మంగళవారం ఉదయం 10 గం.గోపూజ అనం తరం అన్నదానం, సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట పట్టణంలోని ప్రజలు భక్తులు మహిళలు పిల్లలు , గ్రామస్తులు, భక్తులు , అధికసంఖ్యలో హాజరవుతున్నట్లు తెలిపారు.

చిన్నోనిపల్లి రిజర్వాయర్ పరిశీలన



నవతెలంగాణ - గట్టు

మండలంలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని బయటికి పోయే విధంగా తీస్తున్న సమాంతర కాలువ పనులను మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ సోమవారం పరిశీలించారు.త్వరితగతిన కాల్వ పనులు పూర్తిచేసి రిజర్వాయర్‌లోకి వచ్చే వాగులు, వంకలు కాలువల ద్వారా వచ్చే నీళ్లను చిన్నోనిపల్లి గ్రామంలోకి రాకుండా వచ్చే నీళ్లు వచ్చినట్లు బయటికి పోయే విధంగా తగిన ఏర్పాట్లు తొందరగా కాల్వ తవ్వే పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారు, అక్కడున్న ఇరిగేషన్ ఇంజినీర్‌తో మాట్లాడారు. ఇప్పటికే పూర్తయిందని కానీ లింగాపురం గ్రామానికి చెందిన కొందరు రైతులు ఆటంకపరుస్తున్నందున కాస్త లేట్ అయిందని , వారిని ఒప్పించడం కూడా జరిగిందని తెలిపారు. దాదాపు ఇవాళ సాయంత్రం కల్వా పనులు పూర్తి చేస్తామని ఇరిగేషన్ ఇంజినీర్ ఉపేందర్ తెలిపారు. ఆయనతో పాటు చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన రైతులు కేనర సింహులు , జయరాంగౌడ్, డీ. బజారి రమేష్ , వడ్డే నాగన్న పాల్గొన్నారు.

పెళ్లికి నిరాకరించిన.. వ్యక్తిపై కేసు నమోదు

నవ తెలంగాణ - ఊట్కూర్

యువతికి మాయమాటలు చెప్పి గర్భవతి చేసి తర్వాత పెళ్లి చేసుకోవాలని కోరగా ఆ యువకుడు నిరాకరించటంతో బాధితురాలు తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై కృష్ణంరాజు , బాధితురాలు తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తికి అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్‌తో పరిచయం ఏర్పడింది. ఆటో డ్రైవర్‌కు ఇంతకు క్రితం భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. యువతితో గత కొన్ని సంవత్సరాలుగా పరిచయం కావడంతో శరీరకంగా లొంగదీసుకున్నారు. దీంతో యువతి గర్భవతి కావడంతో యువకుడికి తనను పెళ్లి చేసుకోవాలని నిలదీయగా అప్పుడు.. ఇప్పుడంటూ సమాధానం దాటి వేస్తూ వచినట్లు తెలిపారు. ఈ విషయంపై గ్రామంలో పెద్దలు పంచాయతీ చేసినా యువకుడు పెళ్లికి సమీరా అనడంతో ఆ యువతి ఈ నెల 24న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ విషయమై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వాహనా దారులు..
ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- ఏఎస్ఐ ఆంజనేయులు



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు జిల్లా కేంద్రంలో సోమవారం విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయో గించరాదని, తొందరపాటుతనంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులునమోదు చేయడం జరుగుతుందని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపే సమయంలో తగిన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. వాహనాలకు నెంబర్ పెట్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని, ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన మోటర్ మెకానిక్ కనికే మౌలాలీ తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. వెంటనే ఈ విషయం తెలుసుకొని జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, కండక్టర్ శివప్ప, రాజు నాయుడు, వెంకటేష్, నరసింహులు లోకేష్, కరెంటు బత్తలయ్య, దేవన్న, రాముడు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ - మాగనూర్

మాగనూరు మండల కేంద్రంలోని మార్గదర్శ విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, విద్యార్థినులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆటపాటలు కోలాటలాడారు. అనంతరం పాలవుట్ల కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డీ.నర్సింలు, పాఠశాల మేనేజ్మెంట్ అధ్యక్షులు గిన్ని ప్రహల్లాద రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వనిత, ఉపాధ్యాయులు ఉపాధ్యాయునులు,నాగేశ్వరి, నర్మద, వెంకటయ్య గౌడ్, రమేష్ గౌడ్ ,మహేష్, మనోజ్ కుమార్, రేణుక లింగంపల్లి, మాగనూరు రేణుక, తరుణ, సంతోషి, మహేశ్వరి,శిశుర్. విద్యార్థులు, విద్యార్థినులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలు అలంకరించుకొని చూపరులను అలరించారు. మండలంలోని ఆయా గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు.

నవతెలంగాణ -మాగనూర్

మరికల్ మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యా మందిర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులకు గోపికల అలంకరణ ,శ్రీకృష్ణుని వేషాధరణ చక్కగా అలంకరించి జున్నుపాల ముంత ఉట్టికొట్టె కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉట్టికొట్టె కార్యక్రమంలో ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. చిన్నారి విద్యార్థులు కృష్ణుడు గోపికలుగా చాలా చక్కగా ముస్తాబై ఆనందంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. నృ త్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, శ్రీవాణి విద్యా మందిర్ కరస్పా ండెంట్ వేముల వెంకటేశ్వర్లు శర్మ, ప్రిన్సిపాల్ విన తమ్మ రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, రఘు, పూర్ణిమ, స్రవంతి, బాలరాజ్, శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని ఎర్గట్‌పల్లి కొత్తపల్లి గ్రామాలలోని అంగన్వాడీ సెంటర్‌లలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరూ రాధాకృష్ణ వేషధారణను అలంకరించుకొని ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రీబాయి , చిన్నారుల తల్లిదండ్రులు , కుటుంబ సభ్యులు, అంగన్వాడీ సెంటర్ ఆయా తదితరులు పాల్గొన్నారు.


మాగనూర్‌లో..

నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె.యస్. వి. రవి ప్రకాశ్, ప్రిన్సిపల్ పి. నాగలక్ష్మి మాట్లాడుతూ ముందుగా అందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు, పండుగల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుడి, రాధా, గోపికల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఉట్టి కొట్టె కార్యక్రమం నిర్వహించారు.


మాగనూర్‌లో..


మక్తల్‌లో..


ఊట్కూర్‌లో..

ప్రజల మన్ననలు పొందేలా..
విధులు నిర్వహించాలి

- నారాయణపేట డీఎస్పీ లింగయ్య



నవ తెలంగాణ - కోస్గి

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ధన, మాన, ప్రాణ రక్షణ ప్రథమ కర్తవ్యంగా పనిచేసి ప్రజల మన్ననలను పొందాలని నారాయణపేట డీఎస్పీ లింగయ్య అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం కోస్గి సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను, అండర్ ఇన్వెస్టిగేషన్, పెం డింగ్ ట్రాయల్, గ్రేవ్ కేసెస్ సిడి ఫైళ్లను పరిశీలించారు. సిబ్బంది సమస్యలు తెలుసుకుని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి ంచేందుకు చేస్తానన్నారు. విధినిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహి ంచాలని, అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు, అవార్డులు అందుతాయన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ సేవలు అందించా లన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్, సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని అన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికా రులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని అన్నారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించా లన్నారు, వీపీఓ పోలీస్ ఆఫీసర్ సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజల కు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు, సైబర్ నేరాలపై, అప్లికేషన్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీసీటీఎన్ఎస్ (క్రైమ్ , క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ , సిస్టం) ద్వారా ప్రతి దరఖాస్తులను యఫ్.ఐ.అర్ లను, సీడీఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్ లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. సాంకేతికపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండా లని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇంస్టిగేషన్ ఉండా లని కేసులలో శిక్షణ శాతం పెంచాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సీఐ దస్రు నాయక్, ఎస్ఐ వెంకటరమణ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివంగత మాజీ ఎమ్మెల్యేకు ఘన నివాళి

నవతెలంగాణ - నారాయణపేట

స్వాతంత్ర్య సమరయోధుడు, ఉమ్మడి మక్తల్ నియోజకవర్గ దివంగత మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి 95వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీలకు అతీతంగా చిట్టెం అభిమానులు ఆయన జయంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి, టీపీసీసీ సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డిలు జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి విగ్రహానికి, ధన్వాడ మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ధన్వాడ లోని చిట్టెం నర్సిరెడ్డి ఘాట్‌ను సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాత మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి ఉమ్మడి మక్తల్ ఎమ్మెల్యేగా ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశార న్నారు. మక్తల్ నియోజకవర్గంలో భీమా ప్రాజెక్టును ఏర్పాటు చేసి రైతన్నలకు సాగునీరందించారన్నారు.నారాయణపేట నియోజకవర్గ రైతులకు జయమ్మ చెరువు ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరందించాలనే ఆయన చిరకాల కోరికని అన్నారు. అందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వంలో జీవో 69 ద్వారా నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేయడంతో మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి స్వప్నం సహకారం చేశామన్నారు. నిత్యం ప్రజా సేవలో ఉంటూ ప్రజలకు మంచి చేయాలనేది చిట్టెం నర్సిరెడ్డి ఆలోచన విధానమని, ఆదిశగానే ప్రజాసేవలో ముందుకు వెళు తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

క్రమశిక్షణకు మారుపేరు చిట్టెం నర్సిరెడ్డి అని పాలమూరు పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ అన్నారు. దివంగత చిట్టెం నర్సిరెడ్డి 75వ జయంతి



సందర్భంగా మక్తల్ పట్టణంలోని దండు క్రాసింగ్ మినీ ట్యాంకర్ వద్ద సోమవారం విగ్రహ పునఃప్రతిష్ట ప్రారంభోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా .. ఎమ్మెల్సీగా పంచాయతీ సమితి అధ్యక్షుడిగా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని నర్సిరెడ్డి సేవలను కొనియాడారు. ఆయన కృషివల్లే కృష్ణా నదిపై లెఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ప్రారంభిం చుకోవడం జరిగిందని , సంగంబండ రిజర్వాయర్ నిర్మాణంలో ఆయన పాత్ర మరువలేదన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా.. అభివృద్ధికి ఆదర్శప్రా యుడుగా తన రాజకీయ జీవితం సాగిందని ఆయన జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరి ంచుకోవడం హర్షణీయమన్నారు. నర్సిరెడ్డి కూతురుగా విగ్రహావిష్కరణ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. చిట్టెం కుటుంబసభ్యులు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవ తెలంగాణ - క్రిష్ణా

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పరితపించిన దివంగత మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి ఆశయ సాధనకు కలిసికట్టుగా కృషి చేద్దామని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్



రెడ్డి అన్నారు. సోమవారం చిట్టెం నర్సిరెడ్డి జయంతి సందర్భంగా మండలంలోని గుడేబల్లూరు గ్రామ టై రోడ్డు వద్ద ఆయన విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గానికి చిట్టెం నర్సిరెడ్డి చేసిన కృషి మరచిపోలేనిదని, నది తీర ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్లు నెలకొల్పి, సంగంబండ రిజర్వాయర్‌ను నిర్మించి ప్రతి ఎకరాకు నీళ్లు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కలిసిన ..
టీడీపీ జిల్లా నాయకులు



నవతెలంగాణ - నారాయణపేట

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని కందేన్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ టీడీపీ మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు రాములు యాదవ్‌లు సోమవారం ఆదివారం రాత్రి హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకా ంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ కి పూర్వవైభవం వస్తుం దని టీడీపీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు నియోజకవర్గ ఉపా ధ్యక్షుడు రాములు యాదవ్ తెలిపారు. పేట జిల్లాలో త్వరలో టీడీపీ సభ్యత్వం ప్రారంభించి కింది స్థాయి నుంచిపార్టీని బలోపేతం చేస్తాని అన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించే కృష్ణాష్టమి వేడుకల్లో.. బాగంగా సద్దలోనిపల్లిలో మంగళవారం జరిగే రథోత్సవంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి పాల్గొనాలని కాంగ్రెస్ నాయ కులు కోరారు. సోమవారం కృష్ణాష్టమీ దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ మల్లక్క, రామకృష్ణ, ఉపసర్పంచ్ , మాజీ ఎం. రామ్ గోపాల్, బీ. కే.రామకృష్ణ, బం ట్రోతు రామకృష్ణ, గ్రామ నాయకులు, మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఏవీపీ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో ..
లూజు మట్టి మీద పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ - గట్టు

ఏవీపీ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో మట్టి కింద పనిచేస్తుండగా లూజు మట్టి , రాళ్లు పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి..మండలంలోని సల్కాపురం గ్రామంలోని మేఘ ఇంజినీరింగ్ కంపెనీ సబ్ కాంట్రాక్టర్ ఏవీపీ కన్‌స్ట్రక్షన్‌లో పనిచేస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్రం నకుని గ్రామంకు చెందిన విజయ్ కుమార్ సింగ్ గోండు(34) వృత్తి ప్రోక్లైన్ ఆపరేటర్ బీ హోం మండలం మధ్యప్రదేశ్ రాష్ట్రంకు చెందిన వ్యక్తి సాయంత్రం ఏడు గంటల సమయంలో ఏవీపీ కన్స్ట్రక్షన్ కంపెనీలో మట్టి కింద పనిచేస్తుండగా లూజు మట్టి రాళ్లు ఆకస్మాత్తుగా మీద పడటం వల్ల చెందాడని, బంధువులు విజయ సింగ్ రూమ్ కి రానందున మట్టి కూలీ దగ్గరికి పోయి దగ్గర వెతకగా మట్టి తొలగించి చనిపోయిన వ్యక్తిని



సోమవారం ఉదయం సమయంలో బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మృతుడు తండ్రి లాల్ లాల్ సింగ్ ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గట్టు ఎస్సై కేటీ మల్లేష్ తెలిపారు.

బిజినెస్

శేఖర్ శర్మ ఐపిఒ నిబంధనల ఉల్లంఘన...!

- పేటియం షేర్లలో కుదుపు



ముంబయి : పేటియం ప్రమోటర్, సిఇఒ విజయ్ శేఖర్ శర్మ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు సంబంధించి ప్రమోటర్ క్లాసిఫికేషన్ నిబంధనలు ఉల్లంఘించారని మార్కెట్ రెగ్యులేటర్ సెబీ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. శేఖర్ శర్మతో పాటు మాజీ బోర్డు మెంబర్లకు కూడా ఈ నోటీసులు అందినట్లు మనీకంట్రోల్ ఓ కథనం వెల్లడించింది. దీంతో సోమవారం పేటియం షేర్లు ఓ కుదుపునకు గురైయ్యాయి. ఓ దశలో ఆ సంస్థ షేర్లు 8.8 శాతం పతనమై రూ.505.25కు దిగజారగా.. అనంతరం కొంత కోలుకుని తుదకు 4.48 శాతం నష్టంతో రూ.530 వద్ద ముగిసింది.

మీడియా రిపోర్ట్స్ ప్రకారం.. పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్ 2021 నవంబర్‌లో ఐపిఒకు వచ్చినప్పుడు క్లాసిఫికేషన్ నిబంధనలు పాటించలేదు. సెబీకి ఐపిఒ పత్రాలు సమర్పించినప్పుడు విజయ్ శేఖర్ శర్మ ఆ సంస్థ ఉద్యోగిగా కాకుండా ప్రమోటర్‌గా యాజమాన్య నియంత్రణ కలిగి ఉన్నట్లు తెలిపారు. పేటియం వైఖరిని బోర్డు సభ్యులు ఆమోదిస్తున్నారా? లేదా? తెలుపాలంటూ వారికీ సెబీ నోటీసులు జారీ చేసింది. ఐపిఒలో విజయ్‌శేఖర్ శర్మను లార్జ్ షేర్ హోల్డర్ అని పేర్కొన్నారు. సెబీ నిబంధనల ప్రకారం.. ప్రమోటర్లు ఐపిఒ తర్వాత ఉద్యోగి స్టాక్ ఆప్షన్లు అందుకోవడంపై నిషేధం. దీనిపై స్పష్టత ఇవ్వాలని ఎక్స్ఛేంజీలు సైతం వివరణ కోరినట్లు తెలుస్తోంది. 2021లో ఐపిఒకు వెళ్లడానికి ముందే పేటియం సిఇఒ విజయ్ శేఖర్ శర్మ తన వాటాలో 5 శాతం తన కుటుంబ ట్రస్ట్ విఎస్ఎస్ హోల్డింగ్ ట్రస్ట్‌కు బదిలీ చేశారు. అనంతరం ఆయన వాటా 9.6 శాతానికి తగ్గింది. దీంతో కంపెనీ నిర్వహణ బాధ్యతలు నిర్వహించవచ్చునని పేటియం వర్గాలు తెలిపాయి. 10 శాతం లోపే వాటా గల వాటాదారులు కంపెనీని ప్రొఫెషనల్‌గా మేనేజ్ చేయొచ్చునని తెలుస్తోంది.

2021లో పేటియం ఇష్యూ ధర రూ.2150 కాగా.. 9 శాతం డిస్కౌంట్‌తో రూ.1995 వద్ద షేర్లు లిస్టయ్యాయి. ఆ తర్వాత ఎప్పుడు కూడా ఆ స్థాయికి చేరలేదు. మదుపర్లకు భారీ నష్టాలను మిగిలిచ్చింది. పేటియం తన విలువను పెంచి చూపిందనే విమర్శలు ఉన్నాయి. మరోవైపు నిబంధనలు ఉల్లంఘించి సరైన డాక్యూమెంట్లు లేకపోయిన వేలాది ఖాతాలు జారీ చేయడంతో పేటియం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ ఇటీవల చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాది ఆ సంస్థ షేరు ధర రూ.310 వద్ద కనిష్టాన్ని తాకింది. ఇటీవలే కోలుకుంటున్న పేటియంపై మళ్లీ సెబీ పిడుగు పడింది. సెబీ నోటీసులపై పేటియం స్పందిస్తూ.. ఇదేం కొత్త విషయం కాదని పేర్కొంది. మార్చి 31, జూన్ 30తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లోనూ స్టాక్ ఆప్షన్ వివరాలు వెల్లడించామని పేర్కొంది. సెబీకి కూడా ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని తెలిపింది.

ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్

నవతెలంగాణ: ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), తెలంగాణ రాష్ట్రంలో తన కుటుంబం నుండి రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను విస్తరించనున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్లో మొత్తం శ్రేయస్సును నిర్వహించడానికి చాలా కీలకమైన ఏ,డీ,ఈ విటమిన్లు ఉన్నాయి. అయినప్పటికీ, వంట ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమవుతాయని గుర్తించిన బంగే ఇండియా, ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ను కొత్త VitoProtect ఫార్ములాతో ప్రారంభించింది.

ఇక రుణాలు తీసుకోవడం సులభం



న్యూఢిల్లీ : రుణాలు తీసుకోవడాన్ని మరింత సులభతరం చేయనున్నట్లు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. ఇందుకోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్ఐ)ను తీసుకురానున్నట్లు పేర్కొంది. గతేడాదే ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరుతో ప్రారంభించిన పైలట్ ప్రాజెక్టు సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దీన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. సోమవారం బెంగళూరులో శక్తికాంత ఓ సమావేశంలో మాట్లాడుతూ.. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యుపిఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో అదే తరహాలో రుణ వితరణలో యుఎల్ఐ కూడా దూసుకుపోనుందన్నారు. భూ రికార్డులు సహా ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యుఎల్ఐ పని చేస్తుందన్నారు. దీంతో రుణ ఆమోద ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఖాతాదారుడి సమగ్ర ఆర్థిక వివరాలను ఆర్‌బిఐ సేకరించనుందని తెలుస్తోంది.

అందుబాటు ధరలో సామ్సంగ్ గెలాక్సీ ఏ55, ఏ35

నవతెలంగాణ-హైదరాబాద్: సామ్సంగ్ గెలాక్సీ ఏ55 5 జీ, గెలాక్సీ ఏ35 5జీ స్మార్ట్ ఫోన్లపై గతంలో ఎన్నడూ చూడని ధరను ప్రకటించింది. సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్లతో ఇవి అందుబాటులో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. పరిమిత వ్యవధి ఆఫర్ కింద గెలాక్సీ ఏ55 రూ.33999తో ప్రారంభం వివరాలు కానుండగా, ఏ35 రూ.25999 ధరతో అందుబాటులో ఉంటుంది. ఈ ఫోన్లు గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్, ఏఐ ద్వారా మెరుగు పరచబడిన కెమెరా ఫీచర్లు, సామ్సంగ్ నాక్స్ వాల్ట్, నాలుగు ఓఎస్ అప్ గ్రేడ్లు, ఐదు సంవత్సరాల భద్రతా నవీకరణలతో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్ను కలిగి ఉన్నట్లు సంస్థ తెలిపింది. అదేవిధంగా వివిధ బ్యాంకుల క్రెడిట్కార్డులపై వరుసగా గెలాక్సీ ఏ55పై రూ.6000, ఏ35పై 5000 క్యాష్బ్యాక్ అవకాశంతో పాటు, ఆరునెలల వరకు ఈఎంఐ సదుపాయాన్ని అందుబాటులో ఉంచింది. అదే విధంగా గరిష్టంగా ఏ55పై రూ.6000, ఏ35 రూ.5000 వరకు అప్ గ్రేడ్ బోనస్ కూడా పొందే అవకాశం ఉంది. అయితే క్యాష్బ్యాక్ లేదా అప్ గ్రేడ్ బోనస్లలో ఒక్కదానిని మాత్రమే పొందవచ్చు.

ఫోన్‌పేలో UPIపై క్రెడిట్ లైన్ సౌకర్యం

నవతెలంగాణ-హైదరాబాద్: ఫోన్‌పే కస్టమర్ల సౌలభ్యం కోసం మరో అడుగు ముందుకేసింది. తమ ప్లాట్‌ఫామ్‌లో UPI పేమెంట్లకు క్రెడిట్ లైన్‌ను ఎనేబుల్ చేసుకునే అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చామని ఈ రోజు ప్రకటించింది. తమ బ్యాంక్‌ల నుండి క్రెడిట్ లైన్లు పొందే యూజర్లు ఇకపై వీటిని ఫోన్‌పేలో UPIకి లింక్ చేయవచ్చు. దీంతో మర్చంట్లకు ఎప్పటికప్పుడు సజావుగా పేమెంట్లు చేసేందుకు వీలవుతుంది. ఈ ఫీచర్ వల్ల లక్షలాది మర్చంట్ల వద్ద కస్టమర్లు తాము చేసే కొనుగోళ్లకు సౌకర్యవంతంగా పేమెంట్లు చేయగలరు. అంతేగాక స్వల్పకాలిక క్రెడిట్ సౌలభ్యాన్ని వినియోగించుకుని, వాళ్ల నెలవారీ ఖర్చులను మెరుగ్గా మేనేజ్ చేసుకోగలుగుతారు. అందుకు అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ యూపీఏ పరిధిని విస్తరించింది.

నెట్‌వర్క్ మెరుగుదలకు విఐ పెట్టుబడులు

నవతెలంగాణ : తెలంగాణలోని తమ వినియోగదారులకు డేటా స్పీడ్, కవరేజ్‌ను పెంచే దిశగా నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపర్చడంపై భారీగా పెట్టుబడులు పెడుతున్నట్లు వొడాఫోన్ ఐడియా (విఐ) తెలిపింది. రాష్ట్రంలోని తమ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని 4,000 పైచిలుకు సైట్లలో ఎల్‌టిఇ 2500 ఎంహెచ్‌జడ్ బ్యాండ్‌లో స్పెక్ట్రంను 10 ఎంహెచ్‌జడ్ నుంచి 20 ఎంహెచ్‌జడ్‌కు అప్‌గ్రేడ్ చేసినట్లు విఐ తెలుగు రాష్ట్రాల బిజినెస్ హెడ్ ఆనంద్ డానీ తెలిపారు.

రన్ ఆఫ్ కచ్ లో తన నైపుణ్యం నిరూపించిన ద ఇంటిలిజెంట్ సీయూవీ, ఎంజి విండ్సర్

నవతెలంగాణ-హైదరాబాద్: జేస్ డబ్ల్యూ ఎంజి మోటార్ భారతదేశంలో రాబోతున్న వాహనం- ఎంజి విండ్సర్, భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (CUV) గుజరాత్ లోని సమస్యాత్మకమైన భూభాగం రన్ ఆఫ్ కచ్ లో తన సాటిలేని సామర్థ్యాన్ని ప్రదర్శించింది. భారతదేశపు మొదటి CUV-ఎంజి విండ్సర్ తన నైపుణ్యాన్ని నిరూపించింది మరియు ప్రపంచంలోనే అతి పెద్ద ఉప్పు ఎడారులలో ఒకటైన రన్ ఆఫ్ కచ్ లోని 44oCకి పైగా తీవ్రమైన వేడిలో తన ఇంజనీరింగ్ శ్రేష్టతను వెల్లడించింది.

శిఖం భూములపై 'రియల్' కన్ను

బఫర్‌జోన్‌లో బంగ్లాలు..

- కేసరి సముద్రంలో నిర్మించిన 33 ఇండ్ల గుర్తింపు
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 64 అక్రమణలు
- కోర్టు ఆదేశాలు బేఖాతర్
- హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణకు డిమాండ్స్

శిఖం భూములపై కన్నేసిన రియల్ మాఫియా చేయని ఆగడాలంటూ లేవు. ముందుగా కొంత స్థలం కొనుగోలు చేశాక.. క్రమంగా మొత్తం కుంట/చెరువునే మాయం చేస్తున్నారు. మొదట బఫర్‌జోన్ సమీపంలో 500 గజాల జాగాను కొనుగోలు చేస్తారు.. ఆ తర్వాత చెరువులో నీరు నిల్వకుండా తూమును రాత్రిపూట మరోకంట పడకుండా జేసీబీలతో ధ్వంసం చేస్తారు.. చెరువులో నీరు నిల్వకుండా చేసి శిఖం భూమి మొత్తాన్ని ప్లాట్లుగా మార్చుతారు.. మొదట కొనుగోలు చేసిన సర్వే నంబరుకు బై నంబరు వేసి భూములను అమ్మేసి సొమ్ము చేసుకుంటారు. ఇలా చేసిన ప్లాట్ల నిర్మించినవే నాగర్‌కర్నూల్ కేసరి సముద్రం బఫర్‌జోన్‌లో 33 ఇండ్లు. మహబూబ్‌నగర్ పెద్ద చెరువుల కబ్జా చేసి 64, వనపర్తి జిల్లా కేంద్రంలోని తాళ్ల చెరువులో 50 ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాలు, బంగ్లాలు, ఆవాసాలు, బేకరీలు, పాఠశాలలు నిర్మించారు. హైడ్రా ద్వారా హైదరాబాద్‌లో జరుగుతున్న కూల్చివేతల మాదిరిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనూ హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేస్తే వేలాది ఎకరాల శిఖం భూములు అన్యాక్రాంతం నుంచి బయటపడతాయని ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి డిమాండ్లు ప్రభుత్వానికి వస్తున్నాయి. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ చెరువు శిఖం 2800 ఎకరాలు ఉంటుంది. స్థిరీకరించని ఆయకట్టు 5వేల ఎకరాలు. సుమారు 3వేల మంది రైతులు భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారు. తాడూరు, మల్కాపూర్, ఎండబెట్ల, పుల్జాల, తాళ్లపల్లి, నడిగడ్డ, కార్వంగ, జమిస్తాపూర్, గగ్గలపల్లి గ్రామాల్లో ఈ సాగు భూములున్నాయి. చెరువు స్థలం ఆక్రమణకు గురవడం వల్ల నీరు నిల్వ ఉండటం లేదు. దాంతో ఆయకట్టు సాగుకు నీరందడం లేదు. కేసరి సముద్రంలో శిఖం భూముల్లో 33 ఆవాసాలు నిర్మించుకున్నట్టు అధికారులు సర్వే చేసి నిర్ధారించారు. ఇందులో ప్రధానంగా ఎండబెట్ల గ్రామ సమీపాన బఫర్‌జోన్‌లో విల్లాను నిర్మించారు.. దీనికి రూ.50 కోట్లకు పైగానే ఖర్చు చేశారు. ఇక్కడ స్విమింగ్‌పూల్, పార్కింగ్‌తో పాటు రహస్య కార్యక్రమాలు సైతం జరుగుతున్నాయనే విమర్శలున్నాయి. వర్షాకాలంలో విల్లా చుట్టూ నీరు చేరుతుంది. అయితే, నీరు విల్లా సమీపానికి రాకుండా ఇనుప రాడ్లతో చుట్టూ సిమెంటు ప్రహరీ నిర్మించుకున్నారు. వరద ఎంత వచ్చినా.. ఇంటి వరకు చేరకుండా మట్టిపోశారు. దాంతోపాటు అలుగు తగ్గిస్తే శాశ్వతంగా నీటి సమస్య ఉండదని రాత్రిపూట జేసీబీలతో ఉయ్యాలవాడ దగ్గర ఉన్న అలుగును ధ్వంసం చేశారు. ఇలా ఎకరాల కొద్దీ శిఖం భూములను ఆక్రమించుకోవడం వల్ల చెరువులో నీరు నిల్వకుండా బయటికి పారి డిండిలో కలుస్తోంది. కేసరి సముద్రంలోని నిర్మాణాలపై కొందరు గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో బఫర్‌జోన్‌లో ఉన్న నిర్మాణాలను మొత్తం కూల్చాలని ట్రిబ్యునల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. అయితే, నిర్మాణాల కూల్చివేతను ఆపడానికి కొందరు రియల్ వ్యాపారులు సామాన్య ప్రజానీకం చేత హైకోర్టులో కేసు వేయించారు. ఆక్రమణల వెనక మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందన్న ఆరోపణలున్నాయి.

మహబూబ్‌నగర్ పెద్దచెరువు 96 ఎకరాల శిఖం ఉండగా.. ఇప్పుడు 50 ఎకరాలకు కుంచించుకపోయింది. నీరు బయటకు వెళ్లే కాల్వలు, అలుగులు పారే తూములు కబ్జాకు గురయ్యాయి. ఈ కారణంగా భారీ వర్షాలు వస్తే పట్టణానికి మునక తప్పదు. నెక్లెస్ పేరుతో మరో కట్ట నిర్మాణం చేయడంతో చెరువు విస్తీర్ణం మరింత తగ్గిపోయింది. ఫిర్యాదులు వచ్చినప్పుడల్లా అధికారులు హడావుడి చేసి నివేదికల పేరిట కాలయాపన చేస్తున్నారు. సర్వే నెంబరు 67లో ఉన్న చెరువు నేడు క్రమంగా కనుమరుగు అవుతోంది. చెరువు నుంచి వరద వచ్చి సమీపంలోని ఇండ్లను ముంచెత్తుతోంది. బఫర్‌జోన్‌లో 64 అక్రమ నిర్మాణాలు ఉన్నట్టు అధికారులు నివేదికలు ఇచ్చినా.. మున్సిపల్ అధికారులు కూల్చేయాలంటున్నా.. పైఅధికారుల నుంచి స్పందన రావడం లేదన్న విమర్శలున్నాయి. కొందరు పెద్ద రియల్ మాఫియాకు చెందిన వారు బడానాయకుల చుట్టూ తిరుగుతూ నిర్మాణాలను కాపాడుకుంటున్నారు. ఇటీవల సుందరీకరణ పేరుతో ఆక్రమణలు సక్రమం చేసుకుంటున్నారు. ఇప్పటికీ కొందరు మట్టి, ఇసుక, సిమెంటుతో పాటు ఇండ్లను కూల్చిన మన్ను తెచ్చి చెరువులో పోసి ప్లాట్లుగా మార్చుకుంటున్నారు. ఇదంతా చూస్తూ అధికారులు నోరు మెదపడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు శిఖం భూములను కాపాడాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

ఆక్రమణదారులను నియంత్రించాలి

మహబూబ్‌నగర్ పెద్దచెరువు నామ రూపాలు లేకుండా పోయింది. పెద్దచెరువును ట్యాంకుబండ్ చేయడం మంచిదే అయినా.. ఆక్రమణలపై దృష్టి పెట్టలేదు. ఒకవైపు సుందరీకరణ పనులు జరుగుతుండగానే.. మరో వైపు ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రకృతి విపత్తులకు కారణమవుతున్న అక్రమ కట్టడాలను కూల్చేయాలి. ముఖ్యంగా రియల్ మాఫియా అక్రమాలను కట్టడి చేయడం ద్వారానే ప్రకృతి వైపరీత్యాలను అరికట్టవచ్చు.

ఎ. రాములు, సీపీఐ(ఎం)
జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఉక్రెయిన్ ఇంధన సదుపాయాలపై

రష్యా క్షిపణి దాడులు



మాస్కో : రష్యా సరిహద్దుల్లో ఉక్రెయిన్ దాడులను తీవ్రతరం చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన మాస్కో ఎదురు దాడికి దిగింది. సోమవారం ఉక్రెయిన్ గ్రిడ్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులను ఉధృతం చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో సహా డ్నిప్రో, క్రోపివ్నిట్స్కీ, విన్నిట్సియా, క్రివీ రిహ, ఖార్కివ్ వంటి నగరాలపై దాడులను రష్యా కొనసాగించింది. ఉక్రెయిన్‌కు చెందిన కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలపై దాడిని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. కచ్చితమైన, దీర్ఘ శ్రేణి ఆయుధాలతో ఈ దాడిని ప్రారంభించినట్లు తెలిపింది. నిర్దేశించిన అన్ని లక్ష్యాలను చేధించినట్లు తెలిపింది. గత 24 గంటల్లో రెండు ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ స్టేషన్లు, నాలుగు ఫీల్డ్ మందుగుండు డిపోలు ధ్వంసమైనట్లు తెలిపింది. అలాగే, గత కొన్ని రోజులుగా జరిపిన దాడుల్లో ఉక్రెయిన్‌కు చెందిన 90 మంది సైనికులు మృతి చెందినట్లు తెలిపింది. ఉక్రెయిన్‌కు చెందిన పలు సైనిక బృందాలపై ఈ దాడులు నిర్వహించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దాదాపు 100 క్షిపణులు, 100 డ్రోన్లతో రష్యా దాడి చేసినట్లు జెలెన్స్కీ తెలిపారు. తాజా ఘర్షణల్లో రష్యా చేసిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా తెలిపారు. అలాగే ఈ దాడి వలన ఉక్రెయిన్ ఇంధన రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ప్రస్తుతం సౌకర్యాలను పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు.

కాలుష్యపు కోరల్లో నగరాలు

- 2030 నాటికి 76 భారతీయ నగరాల్లో భారీగా వాయు కాలుష్యం..
- సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ అధ్యయనం

న్యూయార్క్ : దేశంలోని 76 నగరాల్లో వాయు కాలుష్యంపై సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఈపీ) కీలక అధ్యయనం నిర్వహించింది. ఇందులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే కాలంలో టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ నాణ్యత ప్రమాణాలకనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడమే దీని లక్ష్యం. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాలు మాత్రమే ఉద్గారాలను 40శాతం తగ్గించగలవని రెండున్నరేండ్ల పాటు నిర్వహించి అధ్యయనంలో తేలింది. అంతేకాదు 2019తో పోలిస్తే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు 11 నుంచి 45శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా నగరాల్లో గాలి నాణ్యత పీఎం 10, పీఎం 2.5, ఎస్ఓ2, ఎన్ఓ ఎక్స్ అనే నాలుగు నిర్దిష్ట కాలుష్య కారకాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం నిర్వహించారు.

పేదలను ఇండ్ల నుంచి ఖాళీ చేయించొద్దు

నవతెలంగాణ - హైదరాబాద్

వరంగల్ దేశాయిపేటలోని 13వ డివిజన్‌లో బీపీఎల్ పథకం కింద పేదలకు ఇచ్చిన పట్టా భూముల్లో కట్టిన ఇండ్లను ఖాళీ చేయించరాదని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌ను హైకోర్టు ఆదేశించింది. చట్ట ప్రకారం ఆ స్థలాల విషయంలో నిర్ణయం తీసుకునే వరకు పేదలను వారి ఇండ్ల నుంచి ఖాళీ చేయించొద్దని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ వినోద్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం 2007-2023 మధ్యకాలంలో పేదలకు పట్టాలు ఇస్తే అందులో ఇండ్లు కట్టుకున్నారనీ, ఇప్పుడు అవి చెరువుల శిఖం భూమిలో ఉన్నాయనో, బఫర్ జోన్‌లో ఉన్నాయనో, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయనో చెప్పి కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం సబబు కాదన్నారు. ఒకరు పట్టాలు ఇవ్వడం, మరొక శాఖ కూల్చివేస్తామనడం సముచితంగా లేదన్నారు. బీపీఎల్ పథకం కింద రెవెన్యూ అధికారులు 2007-2023 మధ్య కాలంలో పేదలకు 30 నుంచి 60 గజాల జాగాలకు పట్టాలిచ్చారని పిటిషనర్ల తరపున వాదన వినిపించారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ అంశాలపై సర్వే కూడా లేకుండా తమకు నోటీసులు ఇచ్చారన్నారు. ప్రతివాదులకు నోటీసులు ఇచ్చిన న్యాయమూర్తి విచారణను వాయిదా వేశారు.

ఇదే తరహాలో వరంగల్ కార్పొరేషన్‌లోని చిన్నవాడపల్లి నిర్మాణాలపై ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పెద్ద సంఖ్యలో దాఖలైన పిటిషన్లను మరో న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ విచారించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయంటూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జులై 25న ఇచ్చిన నోటీసులను పలువురు సవాలు చేశారు. పిటిషనర్లు ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారనీ, ఇప్పుడు అధికారులు వచ్చి ఇండ్లు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నాయని చెప్పి కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం అన్యాయమని పిటిషనర్ల వాదన. వాదనలను విన్న తర్వాత న్యాయమూర్తి, పేదల గుడిసెలను కూల్చరాదని వరంగల్ కార్పొరేషన్‌ను ఆదేశించారు. చిన్న వడ్డేపల్లి చెరువు శిఖం పరిధిలో పిటిషనర్లు ఉన్నారని భావిస్తే వారికి చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి వాళ్ల వాదనలు వినాలనీ, ఆపై చర్యలు చట్ట నిబంధనలకు లోబడి ఉండాలని కార్పొరేషన్‌కు ఆదేశించారు. విచారణను ముగిస్తున్నట్టు ప్రకటించారు.

నేడు కోటగుళ్లలో గవర్నర్ పర్యటన

నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను నేడు (మంగళవారం) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించనున్నారు. మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు ములుగు జిల్లా రామప్ప, జయశంకర్ జిల్లా గణపురం మండలం కోటగుళ్లలో గవర్నర్ పర్యటన కొనసాగనుంది. గవర్నర్ పర్యటనను పురస్కరించుకొని అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గవర్నర్ రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం భూపాలపల్లి డీఎస్పీ అవిరినేని సంపత్‌రావు ఆధ్వర్యంలో చిట్యాల సీఐ డి. మల్లేష్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ కోటగుళ్ళను సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గవర్నర్ కోటగుళ్ల పర్యటన సందర్భంగా ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సీఐలు, 10మంది ఎస్ఐలతో సుమారు 150మంది సివిల్ స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొంటారని వివరించారు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద ఇతర వాహనాలను నిలిపివేయడం జరుగుతుందని గవర్నర్ పర్యటన ప్రొటోకాల్ ప్రకారం కొనసాగుతుందని గర్భాలయంలోకి ఎవరికీ అనుమతి ఉండదని, మీడియాకు అనుమతి లేదని తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కోటగుళ్లలో పారిశుధ్య పనులు 3 రోజులుగా కొనసాగుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయడంతో పాటు ట్రాన్స్‌కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో చెట్లను తొలగిస్తున్నారు. డీఎల్‌పీఓ వీరభద్రం ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీఓ భాస్కర్, కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి, విజేందర్, హేమంత్, రాకేష్, ఏపీవో రాజు, టీఏలు నవ్య, రాజశ్రీ శ్రావణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, చెన్నూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను ఆలయంలోకి రానివ్వని బీసీ కులస్తులు

- శివారు వెంకటాపూర్‌లో ఆలస్యంగా వెలుగులోకి..
- గ్రామాన్ని సందర్శించిన సీఐ, ఎస్ఐ
- తమకు న్యాయం చేయాలని పోలీసులతో బాధితుల మొర



నవతెలంగాణ-మర్కుక్

కాలం మారుతోంది.. అభివృద్ధిలో దేశం ముందుకు సాగుతోంది.. అయినా దళితుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ కొన్ని చోట్ల దళితుల ఆలయ ప్రవేశాలను అడ్డుకుంటున్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘిస్తూ వివక్ష చూపిస్తున్నారు. ఇలాంటి ఘటనే సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దుర్గమ్మకు, గ్రామ దేవతలకు బోనాలు సమర్పించేందుకు దళితులు ఆలయానికి వచ్చారు. వారిని ఆలయంలోకి వెళ్లనివ్వ కుండా బీసీ కులస్తులు అడ్డుకున్నారు.

శివారు వెంకటాపూర్ గ్రామంలో దుర్గమ్మ గుడిని నూతనంగా నిర్మించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలోని దళితులు దుర్గమ్మకు బోనాలు సమర్పించేందుకు రాగా, కొంత మంది బీసీ కులస్తులు అడ్డుకున్నారు. దుర్గమ్మ బోనాలు తీయొద్దని,గుళ్ళోకి ప్రవేశం లేదని రావొద్దని అన్నారు. దాంతో వారు మర్కుక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్ సోమవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని అన్ని కులస్తుల ప్రజలు సమన్వయంతో ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. గ్రామ దేవతలకు కులాలతో సంబంధం లేకుండా అందరూ బోనాలు తీయొచ్చని, ఎవరైనా అడ్డుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని, అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని, అందరూ శాంతియుతంగా, అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. గ్రామస్తులకు మంగళవారం మరోసారి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు.. తమకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు.

రికార్డు స్థాయిలో 9.31 మిలియన్ సందర్శకులను స్వాగతించిన దుబాయ్

నవతెలంగాణ-హైదరాబాద్: దుబాయ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకానమీ అండ్ టూరిజం (డీఈటీ) ప్రచురించిన డేటా ప్రకారం, జనవరి నుండి జూన్ 2024 వరకు 9.31 మిలియన్ల మంది అంతర్జాతీయ సందర్శకులను దుబాయ్ స్వాగతించింది. 2023 మొదటి అర్ధభాగంలో వచ్చిన 8.55 మిలియన్ల పర్యాటకుల కంటే ఇది 9శాతం ఎక్కువ. 2023లో దుబాయ్ ను మొత్తం మీద 17.15 మిలియన్ల అంతర్జాతీయ యాత్రికులు సందర్శించారు. 2024లో అంతకు మించిన సంఖ్యలో సందర్శకులు రానున్నారని అంచనా. ఈసందర్భంగా దుబాయ్ కార్పొరేషన్ ఫర్ టూరిజం అండ్ కామర్స్ మార్కెటింగ్ (డీసీటీసీఎం) సీఈఓ ఇస్సామ్ కాజిమ్ మాట్లాడుతూ... వినూత్నమైన, విలక్షణమైన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అనుభవాలు, ఆకర్షణలతో మరింత ఉన్నత ప్రమాణాలను అభివృద్ధి చేయటం ద్వారా దుబాయ్ పర్యాటకులను ఆకర్షించటంలో ముందంజలో ఉందన్నారు. దుబాయ్ తప్పనిసరిగా సందర్శించాల్సిన గమ్యస్థానంగా నిలపడానికి ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు.

రష్యా దాడులతో ఉక్రెయిన్ అంతటా బ్లాక్‌అవుట్



మాస్కో : ఉక్రెయిన్ అంతటా పారిశ్రామిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున దీర్ఘ-శ్రేణి రష్యా వైమానిక దాడి ప్రారంభించింది. ప్రతిస్పందనగా రష్యాపై దాడులు కొనసాగిస్తానని కీవ్ ప్రతిజ్ఞ చేసింది. ఉక్రేనియన్ వైమానిక రక్షణ దళాల ప్రకారం, వివిధ రకాల డ్రోన్లు, క్షిపణులతో దాడి సోమవారం తెల్లవారుజామున ప్రారంభించబడింది. రష్యా సైన్యం ఆ రోజు తర్వాత ఆపరేషన్‌ను ధృవీకరించింది. ఇది అన్ని ఉద్దేశించిన లక్ష్యాలను ఛేదించిందని నివేదించింది. రష్యా దేశవ్యాప్తంగా ఉన్న క్లిష్టమైన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటోంది. జాపోరోజీ ప్రాంతంలోని కీవ్-నియంత్రిత భాగాన్ని నిర్వహించే ఇవాన్ ఫెడోరోవ్ టెలిగ్రామ్‌లో పేర్కొన్నాడు. అత్యవసర షట్‌డౌన్‌ల కారణంగా బ్లాక్‌అవుట్‌లు సాధ్యమే. కీవ్‌లో మేయర్ విటాలి క్లిట్ష్కో ఉక్రేనియన్ రాజధానిలో విద్యుత్ సరఫరాకు అంతరాయాల గురించి, జాతీయ గ్రిడ్‌తో ఉన్న సమస్యల గురించి ప్రకటించాడు. ఇంధన మంత్రి జర్మన్ గలుష్చెంకో పరిస్థితిని కష్టతరమైనదిగా వర్ణించాడు.

గ్రిడ్ ఆపరేటర్ దానిని ఎదుర్కోవటానికి అత్యవసర బ్లాక్‌అవుట్లను అనివార్యం చేసిందని ధృవీకరించాడు. ఇంతలో, ప్రధాన మంత్రి డెనిస్ ష్మిగల్ మాట్లాడుతూ, ఉక్రెయిన్‌లోని 15 ప్రాంతాలను రష్యా దాడులు ప్రభావితం చేశాయని, రష్యా లోపల లోతైన దాడులకు కీవ్ తమ ఆయుధాలను ఉపయోగించటానికి అనుమతి ఇవ్వాల్సిందిగా పాశ్చాత్య ఆయుధ దాతలను కోరాడు. రష్యా చమురు శుద్ధి కర్మాగారాలు, నిల్వ డిపోలకు వ్యతిరేకంగా డ్రోన్ దాడులకు కీవ్ చేసిన ప్రచారానికి ప్రతిస్పందిస్తూ వసంతకాలంలో మాస్కో ఉక్రేనియన్ పవర్ ప్లాంట్లపై దాడి చేయడం ప్రారంభించింది. ఉక్రేనియన్ ఆయుధ ఉత్పత్తిని, ఫ్రంట్‌లైన్‌లో కొత్త దళాలను మోహరించే సామర్థ్యాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. సోమవారం విజయవంతమైన హిట్‌లను ఉక్రేనియన్ అధికారులు ధృవీకరించారు. లుట్స్క్ మేయర్ అయిన ఇగోర్ పోలిష్‌చుక్, మౌలిక సదుపాయాల లక్ష్యానికి నష్టాన్నినివేదించాడు. పోల్టావా రీజియన్ అధిపతి ఫిలిప్ ప్రోనిన్ కూడా విద్యుత్ సరఫరాలో అత్యవసర అంతరాయాన్ని ధృవీకరించాడు. ఉక్రేనియన్ నాయకుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ చీఫ్-ఆఫ్-స్టాఫ్ ఆండ్రీ యెర్మాక్ ప్రతీకారం తీర్చుకుంటామని బెదిరించాడు. ఆదివారం రాత్రి కీవ్ రష్యాలోని సరాటోవ్, ఎంగెల్స్ నగరాలపై సుదూర దాడులను ప్రారంభించింది. యారోస్లావల్ ప్రాంతంలో చమురు శుద్ధి కర్మాగారానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తున్న ఉక్రేనియన్ డ్రోన్ కూడా అడ్డగించబడిందని గవర్నర్ మిఖాయిల్ యెవ్రేవ్ చెప్పాడు. ఉక్రేనియన్ డ్రోన్‌లు దేశంలోని వివిధ ప్రాంతాలలో 20కి పైగా అడ్డగించబడ్డాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం ఉదయం ప్రకటించింది. ఈ నెల ప్రారంభంలో, ఉక్రెయిన్ రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోకి పెద్ద ఎత్తున సరిహద్దు చొరబాట్లను ప్రారంభించింది. ఆ చొరబాటు సమర్థవంతంగా నిలిపివేయబడిందని మాస్కోలోని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. కీవ్ దళాలు ఇప్పటికీ ఈ ప్రాంతంలో భూభాగాన్ని ఆక్రమించుకున్నప్పటికీ వారంతటా భారీ ప్రాణనష్టాన్ని ఎదుర్కొంటున్నారు.

రెండు ఆవిష్కరణలు ప్రకటించిన బంధన్ బ్యాంక్

నవతెలంగాణ-హైదరాబాద్: వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంధన్ బ్యాంక్ మహిళల కోసం అవని పేరిట ప్రత్యేక సేవింగ్స్ ఖాతాను ఆవిష్కరించింది. అలాగే ఎంటర్ ప్రైజ్వ్యాప్తంగా వినూత్న మైన బంధన్ బ్యాంక్ డిలైట్స్ లాయల్టీ ప్రోగ్రాంను కూడా బ్యాంకు ఆవిష్కరించింది. ఈ ప్రోగ్రాం కింద కస్టమర్లు, డిలైట్ పాయింట్స్ పేరిట రివార్డ్ పాయింట్లను పొందవచ్చు. అలా పోగుపడిన డిలైట్ పాయింట్లను తమ కొనుగోళ్ల కోసం ఉపయోగించుకోవచ్చు. ప్రత్యేక ఆఫర్లను కూడా ఆస్వాదించవచ్చు. ఈసందర్భంగా బంధన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మధ్యంతర) రతన్ కేశ్ మాట్లాడుతూ.... బంధన్ బ్యాంక్ ఒక యూనివర్సల్ బ్యాంక్గా మారి తొమ్మిదేళ్లవు తోందన్నారు. ఈ వ్యవధిలో వివిధ వర్గాల కస్టమర్ల అవసరాలను తీర్చేలా తమ ప్రోడ కుల శ్రేణిని పటిష్టపర్చుకున్నామన్నారు.